TIMES OF VARTHA (25-07-2025)_times of varha main (13-2).qxd 7/25/2025 6:40 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజులా దాసు

తెలంగాణ శుక్రవారం, 25 - జూలై - 2025 సంపుటి : 16 సంచిక : 363 పేజీలు 08 వెల : 6/-


# ఈ సర్వే దేశానికే ఆదర్శం

- నా అంచనాలకు మించి సిఎం రేవంత్‌రెడ్డి రాణించారు
- దేశంలో సామాజికన్యాయానికి ఇదో మైలురాయి
- కులాల స్థితిగతులపై తెలంగాణ వద్ద సమగ్ర డేటా
- ఈ స్థాయిలో బిజెపి సర్కార్ కులగణన చేయలేదు
- తెలంగాణ కులగణనపై ఎఐసిసి భవన్‌లో జరిగిన ప్రజెంటేషన్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- సిఎంపై ప్రశంసల వర్షం కురిపించిన రాహుల్, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ
- కాంగ్రెస్ ఒత్తిడితో కేంద్రం దిగి వచ్చింది
- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క
- కులగణన వివరాలను ప్రియాంకతో పంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



న్యూఢిల్లీ : మా అంచనాలకు మించి కులగణనలో ముఖ్యమం త్రి రేవంత్‌రెడ్డి రాణించారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రశంసించారు. దే శంలో సామాజిక న్యాయానికి ఇదో మైలురాయిగా నిలుస్తుందని ఆయన కితాబిచ్చా రు. కులగణన నిర్వహించడం అంత తేలిక కాదన్నారు. గురువారం ఢిల్లీలోని ఇందిరాభవన్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ అధ్యక్షతన తెలంగాణలో నిర్వహించిన కులగణనపై కాంగ్రెస్ ఎంపీలు, నేతలకు సీఎం రేవంత్ రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెం టేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ తెలంగాణలో రేవంత్ రెడ్డి కులగణన విజయవంతంగా చేపట్టారని, రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు అంచనాలకు మించి రాణించారని కొనియాడారు. ఆఫీసు రూముల్లో కూర్చుని కులగణన చేస్తే మంచి ఫలితాలు రావని, దీనికి నాయకుల అంకిత భావం, చిత్తశుద్ధి అవసరమని అది రేవంత్ రెడ్డి నిరూపించారని పేర్కొన్నారు. తెలంగాణ కులగణనలో దాదాపు 56 ప్రశ్నలతో పకడ్బందీగా నిర్వహించారని, ఇదిదేశంలో కులగణన నిర్వహణకు మార్గదర్శిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇండియాలో తెలంగాణకు ఉన్న స్థాయిలో డేటా మరే రాష్ట్రంలోనూ లేదని అన్నారు. ఇది తాము చెప్పడం కాదని, బిల్‌గేట్స్, ట్రంప్ ఎవరిని అడిగినా ఇదే చెబుతారన్నారు. తెలంగాణ వద్ద 21వ శతాబ్దపు సామాజిక, ఆర్థిక, రాజకీయ సమాచారం ఉందని తెలిపారు. రిజర్వేషన్లపై ప్రస్తుతం ఉన్న 50 శాతం పరిమితిని ఎత్తేయాలని రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. ఈ రిజర్వేషన్లు పూర్తిగా బీజేపీ భావజాలమన్నారు. జనగణనను సరైన రీతిలో బీజేపీ సర్కారు చేస్తుందన్న నమ్మకం లేదన్నారు. దేశ అసలైన వాస్తవ చిత్రాన్ని బహిర్గతం చేయడానికి వారు ఇష్టపడరన్నారు. ధనం, భూమి ఎవరి చేతుల్లో ఉన్నాయో తెలిపే డాటా తెలంగాణ చేతిలో ఇప్పుడు ఉందన్నారు. సమాజాన్ని వేగంగా అభివృద్ధి చేసే శక్తి ఒక విద్యకే ఉందని, ఇంగ్లీష్‌లో బోధన ఇప్పుడు దేశానికి అవసరమని ఆయన గుర్తు చేశారు. అలాగని తానేమీ హిందీ, ప్రాంతీయ భాషలు ముఖ్యం కాదని చెప్పడంలేదన్నారు. బీజేపీ నేతలు మాత్రం ఇంగ్లీష్‌ను తీసేయాలని అంటున్నారని, వారి పిల్లలు ఏ భాషలో చదువుతున్నారో అడగాలని, దళిత, ఆదివాసీల పిల్లలు ఇంగ్లీషులో ఎందుకు చదవకూడదని ప్రశ్నించారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కులగణన సర్వే సక్సెస్ అయ్యిందని, ఈ సర్వే దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే కొనియాడారు. ఈ సర్వే దేశానికి కొత్త దిశ చూపిందన్నారు. సాధారణంగా ఇలాంటి సర్వే చేయడానికి ప్రభుత్వాలు భయపడతాయని చెబుతూ గతంలో కర్నాటకలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి దేవరాజ్ అర్సు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించడానికి పూనుకున్నపుడు ప్రజలతో పాటు తమ కాంగ్రెస్ నాయకులు కూడా ఆ ప్రతులను దగ్ధం చేశారని గుర్తు చేశారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి పదవి పోయినా పర్వాలేదని, రిజర్వేషన్లు అమలు చేసి చూపిస్తామని ఆయన పట్టుదలతో ఆ పని చేశారన్నారు. అప్పుడు ఆయన తీసుకున్న నిర్ణయాన్ని కర్నాటకలో బీసీలు రాజకీయంగా చైతన్యవంతమయ్యారని చెప్పారు. ఎస్సీ, బీసీ, మైనారిటీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తే ఆ వర్గాలన్నీ కాంగ్రెస్ పక్షానే నిలుస్తాయని పార్టీ నేతలకు ఆయన పిలుపునిచ్చారు. రాహుల్‌గాంధీ స్థానంలో ఇంకో నాయకుడు ఉండి ఉంటే కులగణన అనే అంశాన్నే తీసుకునే వారు కాదన్నారు. రాహుల్‌గాంధీ ఆశయం మేరకు తమ పార్టీ తెలంగాణ ప్రభుత్వం కులగణన చేశాకే ప్రధాని మోడీ మేల్కొని దేశవ్యాప్తంగా జనగణన చేసేందుకు ముందుకు వచ్చారన్నారు. స్వతంత్ర నిపుణుల కమిటీ తమ ప్రభుత్వం నివేదికను లోతుగా అధ్యయనం చేశారని, ఆ కమిటీని ప్రశంసిస్తున్నానన్నారు. కుల గణన సర్వే ద్వారా తెలంగాణ ఎక్స్ రే తేలిందని, ఇక ఎవరెంతో వారికంత దక్కాలని అన్నారు. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో ఎవరి వాటాలు వారికి దక్కాలని, ఇందుకు దేశమంతా డేటా బేస్ సర్వే జరగాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏ వర్గానికి అన్యాయం జరగొద్దన్నదే కాంగ్రెస్ విధానమని స్పష్టం చేశారు. తెలంగాణ సామాజిక న్యాయం దిశగా వెళుతోందన్నారు. బీసీల్లో ముస్లింలను చేర్చితే రిజర్వేషన్ 60 శాతం దాటిందని తెలిపారు.

సోనియా ప్రశంస నాకు ఆస్కారం : సీఎం రేవంత్ రెడ్డి (బాక్స్ ఐటెమ్)

తెలంగాణలో విజయవంతంగా కులగణన సర్వే నిర్వహించడాన్ని ప్రశంసిస్తూ తమ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ తనకు రాసిన లేఖ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు లాంటిదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అది నోబెల్, ఆస్కార్ అవార్డు లాంటిదని రేవంత్ రెడ్డి భావోద్వేగంగా అన్నారు. సోనియా గాంధీ ఇచ్చిన రాష్ట్రంలో, రాహుల్ గాంధీ చెప్పిన హామీని అమలు చేసి చూపించామన్నారు. రాహుల్ తన మనసులో అనుకున్నది అమలు చేసి చూపించానని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ఇప్పటివరకు కులగణన జరగలేదని, కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని రాహుల్‌గాంధీ ప్రకటించారని గుర్తు చేశారు. మొదట్లో జనగణనతో పాటు కులగణన చేసేందుకు కేంద్రం ముందుకు రాలేదన్నారు. తెలంగాణలో కులగణన సర్వే ప్రక్రియను తాము 2024లోనే ప్రారంభించామన్నారు. తాను బీసీ నేతను అని ప్రధాని మోదీ పదేపదే చెప్పుకుంటున్నారని, ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని మరోసారి చెబుతున్నానని అన్నారు. మోదీకి బీసీలపై నిజమైన ప్రేమ లేదని విమర్శించారు. కొన్ని విషయాల్లో మోడీ సర్కార్ దిగివచ్చేలా రాహుల్‌గాంధీ పోరాటం చేశారని, అందువల్లే మూడు రైతుచట్టాలను కేంద్రం వెనక్కి తీసుకోవాల్సి వచ్చిందన్నారు.

# ముమ్మాటికీ ప్రజాస్వామ్యంపై దాడి



## ఎస్‌ఐఆర్‌ను వెనక్కి తీసుకోవాలి

## పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్షాల నినాదాల హోరు

న్యూఢిల్లీ : బీహార్‌లో ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్)ను వెనక్కి తీసుకోవాలని పార్లమెంట్ ఉభయ సభల్లో నినాదాల హోరెత్తాయి. ఇదిముమ్మాటికి ప్రజాస్వామ్యంపై దాడి అంటూ అధికారపక్షాన్ని నిలదీశారు. దీంతో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నాలురోజు కూడా ఎలాంటి చర్చా లేకుండానే వాయిదా పడ్డాయి. ప్రతిపక్ష ఎంపీల నిరసనలు కొనసాగడంతో సమావేశాలో గందరగోళం పరిస్థితులు నెలకొన్నాయి. సభా కార్యకలాపాలకు తీవ్ర అవరోధం ఏర్పడడంతో రాజ్యసభ, లోక్‌సభ శుక్రవారానికి వాయిదా పడ్డాయి. లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు ప్రయత్నించారు. దీంతో వెంటనే ప్రతిపక్ష సభ్యులు బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్) ఓటర్ల జాబితాపై చర్చను నిర్వహించాలని ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు చేబూని ప్రతిపక్ష ఎంపీలు వెల్‌లోకి దూసుకెళ్లి ప్రభుత్వానికి, ఈసీకి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. వాయిదా తీర్మానాలపై చర్చించాలని డిమాండ్ చేశారు. బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చకు పట్టుబట్టారు. స్పీకర్ ఓం బిర్లా ప్లకార్డులు ఉపయోగించడం, సభలోని వెల్‌లలోకి దూసుకెళ్లడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ప్రవర్తన పార్లమెంటరీకి విరుద్ధమని, ప్రజా ధనాన్ని వృధా చేయాలనే ఉద్దేశ్యాన్ని ప్రదర్శించిందని ఆయన అన్నారు. అయినప్పటికీ ఎంపీలు తమ ఆందోళన కొనసాగించారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొనడంతో నిమిషాల్లోనే మధ్యాహ్నం 2 గంటల వరకు సభను వాయిదా వేశారు. అయితే తిరిగి ప్రారంభమైన సభలో అదే పరిస్థితి కొనసాగింది. దీంతో సభను నిమిషాల్లోనే శుక్రవారానికి వాయిదా వేశారు. అటు రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి కొనసాగింది. ప్రతిపక్ష సభ్యుల నిరసనల మద్యే రాజ్యసభ డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ నారాయణ్ నిబంధన 267 కింద సభ్యులు సమర్పించిన నోటీసులను అనుమతించడానికి నిరాకరించారు. గురువారం రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేస్తున్నందున సభా కార్యకలాపాలు కొనసాగించడానికి అనుమతించాలని సభ్యులను డిప్యూటీ చైర్మెన్ సభ్యులను కోరారు. రాజ్యసభలో పదవీ విరమణ చేసిన సభ్యులకు వీడ్కోలు పలికారు. ఎం. మొహమ్మద్ అబ్దుల్లా, ఎన్. చంద్రశేఖరన్, ఎం. షణ్ముగం, వైకో, పి. విల్సన్ ల పదవీకాలం ముగియడంతో సభలో తమ అనుభవాలను సభతో పంచుకున్నారు. అనంతరం ప్రతిపక్ష సభ్యులు నిరసన కొనసాగించారు. ప్యానల్ చైర్మెన్ భువనేశ్వర్ కలిత సముద్రపు వస్తువుల రవాణా బిల్లుపై మాట్లాడాలని అన్నాడీఎంకే సభ్యులు ఎం. తంబిదురైకి సూచించారు. ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి "ఎస్‌ఐఆర్‌ను వెనక్కి తీసుకోండి" అని నినాదాలు చేశారు. నిరసన తెలుపుతున్న ప్రతిపక్ష సభ్యులను మాట్లాడటానికి అనుమతి నిరాకరించారు. సభలో మాట్లాడటానికి అవకాశం కావాలంటే, వెళ్లి తమ స్థానాల్లో కూర్చోవాలని సూచించారు.

# కేటీఆర్‌కు కేసీఆర్ ఆశీర్వాదం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తన తనయుడు, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను పార్టీ అధినేత కేసీఆర్ ఆశీర్వదించారు. గురువారం తన పుట్టినరోజును పురస్కరించుకొని కేటీఆర్ తన సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షుతో కలిసి ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులైన కేసీఆర్, శోభమ్మకు కేటీఆర్, శైలిమ పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా నిండునూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ కేటీఆర్, శైలిమను కేసీఆర్ దంపతులు ఆశీర్వదించారు.

# బ్రిటన్‌తో స్వేచ్ఛా వాణిజ్యం

- మోడీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో ఇరు దేశాల వాణిజ్య మంత్రుల సంతకాలు
- రెండు దేశాల మధ్య ఏటా రూ.34 బిలియన్ డాలర్లకు పెరగనున్న వాణిజ్యం
- ఇయు నుంచి బ్రిటన్ వైదొలిగిన తరువాత కుదిరిన అతిపెద్ద ఒప్పందం ఇదే
- భారత్ నుంచి ఎగుమతి అయ్యే 99శాతం వస్తువులపై బ్రిటన్‌లో సుంకాలు ఏవీ ఉండవు
- బ్రిటన్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై భారీగా సుంకాలు తగ్గించనున్న భారత్
- భారతీయ ఉత్పత్తులకు పెరగనున్న మార్కెట్ : ప్రధాని మోడీ



చరిత్రాత్మకమైన భారీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై భారతదేశం, బ్రిటన్ గురువారంనాడు సంతకాలు చేశాయి. దీని ద్వారా ఉభయదేశాల మధ్య ఏటా 34 బిలియన్ అమెరికా డాలర్ల మేరకు వాణిజ్యం జరుగుతుందని భావిస్తున్నారు 2020లో యురోపియన్ యూనియన్ నుంచి బ్రిటన్ వైదొలగిన తర్వాత ఒకదేశంతో కుదుర్చుకున్న అతి పెద్ద వాణిజ్య ఒప్పందం ఇదే. లండన్ లో భారత ప్రధాని మోదీ, బ్రిటీష్ ప్రధాని కీర్ స్టార్మర్ మధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చల అనంతరం ఈ ఒప్పందం కుదిరింది. బ్రిటన్ విదేశీ వ్యాపారం, వాణిజ్య శాఖ మంత్రి జోనాథన్ రేనాల్డ్స్, భారత వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. బ్రిటన్ లో రెండురోజుల అధికార పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ , బ్రిటన్ ప్రధాని స్టార్మర్ తో కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఉభయదేశాల మధ్య కుదిరిన ఫ్రీ ట్రేడ్ ఒప్పందం రెండుదేశాల పురోభివృద్ధికి ప్రాతిపదిక కాగలదని అన్నారు. దీంతో వాణిజ్యం ఇమ్మడి ముమ్మడిగా పెరుగుతుందని వివరించారు. ఉభయదేశాలకు ఇది చరిత్రలో గుర్తుండి పోయే రోజు అంటూ, పలు ఏళ్ల కృషి ఫలితంగా రెండు దేశాల మధ్య సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం సాకారమైందని మోదీ అన్నారు.

TIMES OF VARTHA (25-07-2025)_times of varha main (13-2).qxd 7/25/2025 6:40 AM Page 2



# డిగ్రీలో స్పెషల్ ఫేజ్ అడ్మిషన్లు

**జూలై 25 నుండి 31 వరకు అవకాశం**

**అందుబాటులో కొత్త కోర్సులు**

**కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




జిల్లాలోని బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ స్పెషల్ ఫేజ్ అడ్మిషన్లకు అవకాశం కల్పిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్, దోస్త్ కోఆర్డినేటర్ మేడ తిరుపతి లు గురువారం ప్రకటనలో తెలిపారు. జూలై 25 నుండి 31 వరకు ఆన్లైన్ ద్వారా దోస్త్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఇప్ప టికే మూడు విడతల్లో డిగ్రీ సీట్ల కేటాయింపు జరుగగా, ప్రస్తుతం డిగ్రీ ప్రవేశానికి దాదాపు ఇదే చివరి అవకాశంగా ఉంటుందని వివరించారు. అన్ని హంగులతో కొనసాగుతున్న బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుత 2025-26 విద్యా సంవత్సరంలో నూతన కోర్సులు ప్రారంభమయ్యాయని, వాటిని సద్వినియోగం చేసుకొని, ఉపాధి పొందాలని కోరారు. దోస్త్ వెబ్సైట్ ద్వారా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లను అందజేస్తున్నామని తెలిపారు. ఇందుకు గాను కళాశాలలో స్వచ్ఛంద హెల్ప్ లైన్ సెంటర్ కొనసాగుతుందన్నారు. కళాశాలలో బిఏ, బీకాం, బీఎస్సీ ఎంపీసీ, బిజెడ్సి కోర్సులతో పాటు ఈ ఏడాది కొత్తగా బీకాం బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్ ఇన్సూరెన్స్, బీకాం టాక్సేషన్ అందుబాటులో ఉన్నాయన్నారు. డిగ్రీ అడ్మిషన్ దోస్తు సందేహాలకు 9959269975 ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ ను సంప్రదించాలని సూచించారు.

# అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలి

**నిబద్ధత,క్రమశిక్షణ, అనుభవంతో**

**విధి నిర్వహణ చేయాలి**

**రామగుండం పోలీస్ కమిషనర్**

**అంబర్ కిషోర్ ఝా**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



శాంతి భద్రతలు, నేరాల నియంత్రణ విషయంలో పోలీస్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో అనుభవం, నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షాలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం కమిషనరేట్ కార్యాలయములో అర్ధ వార్షిక నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సిపి ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్ల వారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, గత ఆరు నెలల కాలంలో జరిగిన తప్పిదాలు భవిష్యత్తులో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగినది, మొదలైన అంశాలపై పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై ఆయన అధికారులతో చర్చించడంతో పాటు పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈసందర్భంగా సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, ప్రస్తుతం సైబర్ క్రైమ్స్ అనేది పెద్ద సమస్యగా ఉందని, సైబర్ క్రైమ్స్ పై శ్రద్ధ చూపాలని, ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అధికారులు సైతం అవగాహన కలిగి ఉండి, నేరాల నివారణకు దర్యాప్తునకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఇతర కేసులు దర్యాప్తు విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీతో పాటు శాస్త్రీయ పద్ధతిని సైతం అనుసరిస్తూ, దర్యాప్తు చేపట్టాలని సూచించారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు తప్పక వీడియోగ్రఫీ చేపించాలని, సాక్ష్యంలో వీడియో, ఫోటోగ్రాఫర్ అప్లోడ్ చేయాలని, అవి నేర దర్యాప్తులో, నిందితులపై నేర నిరూపణలో బలమైన సాక్ష్యం అవుతుందని, వాటిని మార్చే అవకాశం ఎవరికీ ఉండదన్నారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని,ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా సూచించారు. అదేవిధంగా మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగంగా స్పందించాలని తెలిపారు. రానున్న పంచాయతీ ఎన్నికల దృష్టిలో ఉంచుకొని, స్టేషన్ అధికారులు తమ పరిధిలోని గ్రామాలను సందర్శించి, తగిన సమాచారాన్ని సేకరించాలని సూచించారు. ప్రతి గ్రామంలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ట్రబుల్ మాంగర్స్, రౌడీ షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించడం తోపాటు వారి కదిలికలపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరంగా చర్యలు తప్పవని, గంజాయి అక్రమ రవాణా, నిలువ, సరఫరా, సేవించడం వాటిపై, నిఘా, నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా విధుల్లో అలసత్యం ప్రదర్శిస్తే సహించేది లేదని, శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసిపి ఏ రవి కుమార్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏఆర్ ఏసిపి ప్రతాప్, కమిషనరేట్ పరిధిలోని ఇన్స్పెక్టర్లు, ఎస్ఐ లు, సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, సిసి హరీష్ లు పాల్గొన్నారు.

# మ్యాచింగ్ గ్రాండ్ చెక్ అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియాలోని కేకే 5 గనిలో గనిలో కోల్ కట్టర్ గా విధులు నిర్వహిస్తూ, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మోకానపల్లి లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు మ్యాచింగ్ గ్రాంట్ చెక్కును అందజేశారు.గురువారం గని ఆవరణంలో నిర్వహించిన ముఖ్యఅతిథిగా కేకే గ్రూప్ ఏజెంట్ డి రాంబాబు హాజరై, లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు 15 లక్షల రూపాయల 80 వేల రూపాయల మ్యాచింగ్ గ్రాంట్ చెక్కును అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మృతునికి సింగరేణి నుండి ఏడు లక్షల 50 వేల రూపాయలు,అదేవిధంగా ఉద్యోగుల నుండి సేకరించిన ఏడు లక్షల 80 రూపాయలు మొత్తం కలిపి 15,80,000 చెల్లించడం జరిగిందన్నారు. వీటిలో సింగరేణి సంబంధించిన 7 లక్షల 50 వేల రూపాయలను ఫిక్స్ డిపాజిట్ చేసి అందించామన్నారు. డబ్బులను జాతీయ బ్యాంకులో పొదుపు చేసుకుని కుటుంబ అవసరాలకు మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ శంభూనాథ్ పాండే, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, గని రక్షణ అధికారి రమేష్, సంక్షేమ అధికారిని ఏ రవళి,ఏఐటియుసి గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ లు పాల్గొన్నారు.

# చిన్న గూడూరులో నూతన రేషన్ కార్డుల పండగ..!





**చిన్న గూడూరుకు 3 కోట్ల అభివృద్ధి పనులు**

**నిరుపేదలకు మండలంలో 280 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాం**

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచందర్ నాయక్**

**మాజీ సింగిల్ విండో చైర్మన్ రావుల రాంరెడ్డి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

చిన్నగూడూరు మండలం అభివృద్ధి పదంతో దూసుకుపోతుందని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే రామ చందర్ నాయక్ అన్నారు.గురువారం స్థానిక మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామచందర్ నాయక్ పాల్గొన్నారు. చిన్న గూడూరు మండలంలో 780 నూతన రేషన్ కార్డులు మంజూరయ్యాయని ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడినాక ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వం అని అన్నారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు తప్పకుండా వస్తాయి రేషన్ కార్డు ఇందిరమ్మ ఇండ్లు ప్రక్రియ నిరంత ప్రక్రియ అని ఎవరికైనా రాలేదని ఆందోళన చెందవద్దని మీసేవ సెంటర్లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.చిన్నగూడూరు మండలానికి సుమారు మూడు కోట్ల రూపాయలు అభివృద్ధి కోసం నిధులు ఇచ్చామని తెలిపారు.మండలంలోని 10 గ్రామపంచాయతీలలో మునుపెన్నడూ లేని విధంగా 280 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సతీష్, ఎంపీడీవో కిన్నెర యాకయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ రావుల రాంరెడ్డి, ఆయిల్ ఫామ్ అడ్వైజర్ కమిటీ మెంబర్ కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సుదగాని నగేష్ నాయకులు మురళీధర్ రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు శాగంటి సందీప్, మండల ప్రధాన కార్యదర్శిలు పట్ల కిరణ్, వాసం సుధాకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చాట్ల రామచంద్రు, జంపాల శ్రీనివాస్, మద్దెల రమేష్, నాయకులు కంచనపల్లి ఉప్పలయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుతో మహిళ మృతి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మండలంలోని తుర్కపల్లి గ్రామంలో పాముకాటుతో మహిళ మృతి చెందింది. పట్టణ ఏఎస్ఐ మాజీద్ తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని తుర్కపల్లి గ్రామానికి చెందిన గృహిణి మంద శ్రీలత బుధవారం ఉదయం కాలకృత్యాల కోసం బయటకు వెళ్లగా, ఆమె కుడికాలు మడమపై పాము కాటు వేసింది. వెంటనే ఆమె విషయాన్ని ఆమె భర్త మంద రాజు కు తెలుపగా, వెంటనే కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ లో ఆమెను మొదట మంచిర్యాల ప్రభుత్వ తరలించి, అనంతరం మెరుగైన చికిత్స కొరకు కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా, చికిత్స పొందుతూ శ్రీలత అదే రోజు మృతి చెందింది. ఈమేరకు మృతిరాలి భర్త రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నమోదు చేయడం జరిగిందని, అనంతరం శవ పంచనామా నిర్వహించి, దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఫిర్యాదులు ఇచ్చి ఏడాది గడిచిన కానరాని చర్యలు

**నోటీసులిచ్చి చేతులు దులుపుకున్న అధికారులు**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రి, ఊర చెరువు ఆక్రమణకు గురై, అక్రమ కట్టడాలు వెలిశాయని, వాటిని తొలగించి, చెరువు భూమిని కాపాడాలని కోరుతూ, ఫిర్యాదులు చేసి ఏడాది కావస్తున్నప్పటికీ, సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారనే ప్రశ్న తలెత్తుతుందని బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్పీ) జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తెలిపారు. గురువారం ఊర చెరువు కట్టపై బీఎస్పీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆక్రమణ దారులకు అధికారులు నోటీసులు జారీ చేసినట్లయితే పూర్తి స్థాయిలో విచారణ జరిపి, చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమా లేక నాయకుల అన్నదండలా అనే సందేహాలు కలుగుతున్నాయన్నారు. ఊర చెరువులో అక్రమ నిర్మాణాలు తొలగించి, అక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్, మండల అధ్యక్షుడు ఎండి మతిన్ ఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రహీం బాబా, పట్టణ నాయకులు సత్తారపు నారాయణ, షేక్ అలం లు పాల్గొన్నారు.

# కేజిబివి మిగిలి ఉన్న సీట్లకు దరఖాస్తులు చేసుకోండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఆరవ తరగతి, ఏడవ తరగతి ఉర్దూ మీడియం, ఇంగ్లీష్ మీడియం లో సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి, అర్హత గల విద్యార్థినీలు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రత్యేక అధికారిని బి సునీత గురువారం ప్రకటనలో తెలిపారు. ఆరవ తరగతి ఇంగ్లీష్ మీడియం లో పది సీట్లు, ఉర్దూ మీడియం లో 39 సీట్లు, ఏడవ తరగతిలో 40 సీట్లు ఖాళీగా కలవన్నారు. చదువుకోవాలనే బాలికలు పాఠశాలలో దరఖాస్తు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



రైతులకు డీలర్లు ఎవరైనా ఎరువులను అధిక ధరలకు అమ్మిన, అదేవిధంగా రైతులకు ఇతర వస్తువులు కలిపి అమ్మిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్ తెలిపారు. గురువారం మండలంలోని పలు ఫెర్టిలైజర్ ఎరువుల దుకాణాలను, గోదాములను వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, ఆదిల్ పేట గ్రామంలోని మలికా ఫెర్టిలైజర్స్ ఎరువుల దుకాణాలను, గోదాములను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఛత్రు నాయక్, సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్, మండల తహశీల్దార్ సతీష్ కుమార్, పట్టణ అదనపు ఎస్ఐ నూనె శ్రీనివాస్ లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్ మాట్లాడుతూ, ప్రతి ఎరువుల దుకాణం నందు స్టాకు నిలువలు, ధరల పట్టిక రైతులకు కనపడేలా తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. ఈ వానా కాలం సీజన్ గాను రైతులకు కావలసినవి అందుబాటులో ఉంచాలని డీలర్లకు సూచించారు. వ్యవసాయ సాగు కొరకు మాత్రమే యూరియా అమ్మాలని, పారిశ్రామిక ప్రయోజనాలకు అమ్మకూడదని తెలిపారు. రైతులతో మాట్లాడుతూ, యూరియా ,ఇతర ఎరువుల లబ్ధిత గురించి, వాటి ధరల గురించి అడిగి, రైతులకు ఇబ్బంది లేదని తెలుసుకున్నారు. రైతులు యూరియా, ఎరువుల కొరకు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ వానాకాలం సీజన్ కు గాను సరిపడా స్టాక్ ను జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా ఎప్పటికప్పుడు తెప్పించడం జరుగుతుందని తెలిపారు. రైతులు అధిక మోతాదులో ఎరువులను వాడి, పంట భూములను నిస్సారం చేయకూడదని సూచించారు. అదేవిధంగా రైతులు నానో యూరియా, నానో డిఏపి ల పైన మొగ్గు చూపించాలన్నారు. అదేవిధంగా ప్రతి పట్టాదారు సంబంధిత వ్యవసాయం విస్తరణ అధికారి వద్ద ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని జి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి లు పాల్గొన్నారు.

# 'ఘనంగా క్యాబినెట్ ప్రమాణ స్వీకార వేడుకలు'

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



నిజామాబాద్ నగరంలోని నారాయణ పాఠశాలలో క్యాబినెట్ ప్రమాణస్వీకారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇటీవల జరిగిన కేబినెట్ ఎన్నికల్లో భాగంగా గెలుపొందిన వారిని వేదిక పైకి ఆహ్వానించి వారి బాధ్యతలను విద్యార్థులకు అప్పగించారు. ఇందులో భాగంగా హెడ్ బాయ్ గా రీతుద్వాజ్, హెడ్ గర్ల్ గా సాహితీ ఎన్నికై ప్రమాణ స్వీకార చేశారు. నారాయణ విద్యాసంస్థల ఎ.జి.ఎం శివాజీ పాటిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు చందన, కొ ఆర్డినేటర్లు రాకేష్, కల్పన, ఉపాధ్యాయ బృందం పాల్గొని విజయవంతం చేశారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# మీడియా వాస్తవాలను వెలువరించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రింట్, ఎలక్ట్రానిక్ పాత్రికేయులు రాజ్యాంగం కల్పించిన పత్రిక స్వేచ్ఛను సద్వినియోగ పరచుకుని, ప్రజలకు ఉపయోగపడే విధంగా వాస్తవాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గురువారం ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్యంలో పాత్రికేయ రంగానికి ప్రత్యేక స్థానం ఉందని, అభివృద్ధి, సంక్షేమం దిశగా ప్రభుత్వాలు చేపట్టే పథకాలు, కార్యక్రమాలను విస్తృత ప్రచారం చేయడం ద్వారా ప్రజలందరికీ తెలిపి పథకాల ఫలాలు పొందే విధంగా చేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ మారుమూల గ్రామాల నుండి అభివృద్ధి చెందిన పట్టణాల వరకు తమ పరిధిలో జరుగుతున్న అన్యాయాలను, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కరించడంలో పాత్రికేయులు తమ వంతు బాధ్యత నిర్వహిస్తారని తెలిపారు. మీడియా ద్వారా ప్రపంచానికి తెలియని ఎన్నో వాస్తవాలు బయటపడ్డాయని, ఎంతో మంది బాధితులకు అవసరమైన సహాయం, న్యాయం అందాయన్నారు. కానీ, జిల్లాలో కొంత మంది పాత్రికేయులు అవాస్తవ వార్త కథనాలను ప్రచురిస్తూ, వ్యాపార, వాణిజ్య సంస్థలలో, ప్రభుత్వ కార్యాలయాలలో, వ్యక్తిగత బెదిరింపులకు పాల్పడి, డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలియవచ్చిందని తెలిపారు. పాత్రికేయులు తాము ప్రచురించే విషయాలపై పూర్తి నిజనిర్ధారణ చేసుకోవాలని సూచించారు. జిల్లాలో కొంత మంది నకిలీ జర్నలిస్టుల కారణంగా అసలైన జర్నలిస్టులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఇలాంటి అవాస్తవాలను ప్రచురిస్తూ, బెదిరింపులకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## 'తెలంగాణ సాహిత్య అకాడమీ కవి సమ్మేళనానికి ఘనపురం'

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్



తెలంగాణ సాహిత్య అకాడమీ దాశరథి శతజయంతి సందర్భంగా నిర్వహిస్తున్న సాహితీ సప్తాహంలో జూలై 25, శుక్రవారం సాహిత్య అకాడమీలో జరిగే కవిసమ్మేళనంలో నిజామాబాద్ జిల్లాకు చెందిన ప్రముఖ కవి, సారంగపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు ఘనపురం దేవేందర్ పాల్గొనున్నారు. ఈ విషయమై తనకు ఆహ్వానం అందినట్లు ఘనపురం దేవేందర్ తెలిపారు. తమ సహచర ఉపాధ్యాయునికి తెలంగాణ సాహిత్య అకాడమీలో దాశరథి శత జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న సాహితీసప్తాహంలో కవి త్వం వినిపించే అవకాశం రావడం పట్ల సారంగపూర్‌హా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ సల్ల సత్యనారాయణ, ఉపాధ్యాయులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు నమోదు చేసుకోవాలి

**జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

విద్యా సంవత్సరం 2025-26 గాను పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు ఈ-పాస్లో విద్యార్థులు తమ వివరాలు నమోదు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి గురువారం ప్రకటనలో తెలిపారు. నూతన, రెన్యువల్ కొరకు జిల్లాలోని కళాశాలలు, విద్యార్థులు ఆన్లైన్లో www.telangana.epass.cgg.gov.in వెబ్సైట్ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. సిఈటిఎస్ ద్వారా కన్వీనర్ కోటాలో చేర్చిన విద్యార్థుల వివరాలు నమోదు చేయడం వలన పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ మంజూరు చేయడానికి వీలు కల్పించబడుతుందని, స్కాలర్షిప్ పొందాలనుకునే విద్యార్థులు సెప్టెంబర్ 30లోగా తమ వివరాలు నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని, కళాశాలలు తమ రిజిస్ట్రేషన్, విద్యార్థులు నమోదు స్థితి వివరాలను పబ్లిక్ పోర్టల్లో తెలుసుకోవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఎడపల్లిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని పలు గ్రామాలలో కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని తెరాస నాయకులు, ప్రజాప్రతినిధులు కేకులు కట్ చేసి,మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు.ఈ మేరకు ఎడపల్లిమండల కేంద్రంలోని మంగళ్పహాడ్ చౌరస్తాలో మండల అధ్యక్షుడు శ్రీరామ్,ఎంపీపీ శ్రీనివాస్,ల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో స్థానిక తెరాస నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దేరేడి శ్రీరామ్, మాజీ ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్ లు మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జనం మెచ్చిన నేత అని పేర్కొన్నారు.ఆయన ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో పార్టీ బలంగా ముందుకు సాగుతుందని, ఆయన నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ మరింతగా బలోపేతం అవుతుందని తెలిపారు. ఐటీ రంగంలో తెలంగాణ ను నెంబర్ వన్ స్థానంలో ఉంచిన ఘనత కేటీఆర్ కే దక్కుతుందన్నారు. ఇలాంటి నాయకుడు వంద జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు. తమ నాయకుడు మరెన్నో పదవులను అలంకరించి యువతకు ఆదర్శం కావాలని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో రవీందర్ గౌడ్, హుండీ నాగేందర్,బట్టు హన్మాండ్లు, అబ్దుల్ వహెబ్ భారీ,తాడేం కృష్ణ, సాయన్న, హన్మండ్లు, హాస్సేన్,రెడ్డి,హైమద్, బాబర్,నాగరాజు,సాయి,మల్కాస్వామి,నాగరాజ్, సురేష్ గౌడ్, పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## గేదెల కోసం చెరువులోకి వెళ్లిన వ్యక్తి మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండల కేంద్రంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది.బుధవారం సాయంత్రం బతుకమ్మ చెరువులో ఉన్న తన గేదెలను బయటకు తీసుకు రావడానికి వెళ్లిన సాయల్ల మల్లయ్య (55) అనే వ్యక్తి ఊబిలో చిక్కుకుని మరణించాడు.గురువారం ఉదయం మల్లయ్య మృతదేహం చెరువులో తేలడంతో గ్రామస్తులు బయటకు తీసి బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటన స్థానికంగా విషాదం నింపింది.

## బీఆర్ఎస్ ఆఫీస్‌లో ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టిన రోజు సందర్భాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి ఆదేశానుసారం పార్టీ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జడ్పీ చైర్మన్ డి. విట్టల్ రావు, పార్టీ నగర అధ్యక్షుడు సిర్ప రాజు, నిజామాబాద్ నగర అధ్యక్షుడు ఆధ్వర్యంలో కేటీఆర్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా కార్యా లయంలో బర్త్ డే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యాలయ ప్రాంగణం లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాలు జిల్లా నాయకులు, కార్యకర్తల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కొత్తూరు లక్ష్మారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నవేద్ ఇక్బాల్, రమణ రావు, నీలం రెడ్డి, శేఖర్ రెడ్డి, అంజయ్య, నీలగిరి రాజు, సురేష్, అంబటి శ్రీనివాస్ గౌడ్, చింతకాయల రాజు, మాకు రవి, అగ్గు సంతోష్, మెతుకు శివ, బారి, ఫయీమ్ ఖురేషి, న్యాలం రమేష్, విజయ్ కుమార్, సాదిక్, కృష్ణ తదితరులు కలిసి పాల్గొని కేటీఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## యుఎస్పిసి ఆధ్వర్యంలో మండల తహశీల్దార్‌కు వినతిపత్రం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్పిసి) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దశలవారి పోరాటంలో భాగంగా గురువారం మండల తహశీల్దార్ కార్యాలయంలో మండల తహశీల్దార్ సతీష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం యుఎస్పిసి నాయకులు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను ఈ నెలాఖరులోగా అమలు చేయాలని, పెండింగ్ డిఏ లను వెంటనే చెల్లించాలని, సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను అమలు చేయాలని, జిఓ నెంబర్ 317 వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాలకు పంపించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపచేయాలని, సిపిఎస్ రద్దుచేసి, పాత పెన్షన్ పునరుద్ధరించాలన్నారు. ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులందరికీ పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయ సర్దుబాటు జిఓ 25ను సవరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల 29 రోజుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, టైం స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివిధ గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న గెస్ట్, పార్ట్ టైం ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులకు కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. నూతన జిల్లాలకు డీఈవో పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్ కు డిప్యూటీ ఈవో, నూతన మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలన్నారు. ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ లను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల, పెన్షనర్ల వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలలకు 5571 పిఎస్ హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటి ల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఓ 2,3,9,10 లను రద్దుచేసి, జి ఓ11, 12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని కోరారు. వివిధ జిల్లాలో జరిగిన పైరవీ డిప్యూటేషన్లు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గురుకులాల టైం టేబుల్ సవరించాలని, కేజీబీవీ, మోడల్ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మోడల్ పాఠశాల, గురుకులాల సిబ్బందికి 010 పద్దుతో వేతనాలు చెల్లించాలన్నారు. గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలో పండిట్, పీఈటీ పోస్టులను అప్ గ్రేడ్ చేసి, వెంటనే పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలనే ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలన్నారు. విద్యారంగంలో ఎన్జీవోల జోక్యాన్ని నివారించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు పోడేటి సంజీవ్, భూక్యా కిరణ్ కుమార్, దేవ రమేష్, ఏ అనంతరావు, ఏ వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విదేశీ విద్యా పథకానికి షెడ్యూల్డ్ కుల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు సిహెచ్ దుర్గాప్రసాద్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

విద్యా సంవత్సరం 2025-26 నకు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం కొరకు అర్హులైన షెడ్యూల్డ్ కులముల విద్యార్థులకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు సిహెచ్ దుర్గాప్రసాద్ గురువారం ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులకు 20 లక్షల రూపాయల ఉపకార వేతనం అందించడం జరుగుతుందని, యుఎస్ఏ, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మని, జపాన్, సౌత్ కొరియా, న్యూజిలాండ్ లలోని విశ్వ విద్యాలయాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్, ప్రొఫెషనల్ కోర్సులలో విద్య అభ్యసించాలనుకునే షెడ్యూల్డ్ కులముల విద్యార్థులు ఆన్లైన్లో www.telangana. epass.cgg.gov.in వెబ్సైట్లో ఆగస్టు 31 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అభ్యర్థులు జిల్లాకు చెందిన షెడ్యూల్డ్ కులము వారై ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం సంవత్సర ఆదాయం 5 లక్షల రూపాయలకు మించి ఉండరాదని సూచించారు. పిజి చదవడానికి గ్రాడ్యుయేషన్లో 60 శాతం కంటే ఎక్కువ మార్కులు పొంది ఉండాలని, టిఓఈఎఫ్ఎల్, ఐఈఎల్టిఎస్, జిఆర్ఈ, జిఎంఏటి లలో ఎక్కువ శాతం అర్హత కలిగి ఉండాలని, పాస్పోర్ట్, వీసా కలిగి ఉండాలని, విదేశీ విశ్వ విద్యా లయము నుండి అడ్మిషన్ పొంది ఉండాలని తెలిపారు. ఒక కుటుంబం నుండి ఒక్కరు మాత్రమే అర్హులని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## టీ బీ ముక్త్ భారత్ ను ప్రజల్లోకి తీసుకెళ్లి టీబీ వ్యాధిగ్రస్తులకు అండగా నిలవాలి

**జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

**జిల్లా రెడ్ క్రాస్ సొసైటీకి ప్రశంసా పత్రం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



టీ బీ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి టీబీ వ్యాధిగ్రస్తులకు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులకు సూచించారు. క్షయ వ్యాధిగ్రస్తులకు అండగా నిలిచినందుకు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీకి ప్రశంసా పత్రం తో పాటు జిల్లా చైర్మన్ బుస్సా ఆంజనేయులుకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ప్రశంసా పత్రం అందజేసింది. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి చేతుల మీదుగా సన్మానించి ప్రశంస పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సభ్యులు టీబీ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని ఉచితంగా ప్రజల్లోకి తీసుకెళ్లి టీబీ వ్యాధిగ్రస్తులకు అండగా నిలవాలని సూచించారు. ఇటీవల జిల్లాలో సమీక్షలో రాష్ట్ర గవర్నర్ టిబి ముక్త్ భారత్ కార్యక్రమాన్ని జిల్లాలో చేపట్టాలని అన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అంకిత్, డాక్టర్ వి. మనోహర్ రెడ్డి, రాష్ట్ర ప్రోగ్రాం ఆఫీసర్ పి ఎం టి బి ముక్త్ భారత్, రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్, కోశాధికారి రవీందర్, కార్యదర్శి అరుణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## 60 ప్రభుత్వ పాఠశాలలకు 170 గ్రీన్ చాక్ బోర్డ్స్ ఉచితంగా పంపిణీ..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండలం లో గల 60 పాఠశాల లకి గ్రీన్ చాక్ బోర్డ్స్ రెండు విడత లలో 170 బోర్డు లు ప్రతీ పాఠశాల కీ (గర్ల్స్ హై స్కూల్ మినహా )రావడం జరిగింది. వాటి ఫిట్టింగ్ సైతం పూర్తి చేయడం జరిగింది. మండలం కి 181 బోర్డ్స్ మంజూరు కావడం జరిగింది. మిగతా ఒక్క పాఠశాల కీ జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ కీ చివరి విడత లో 11 బోర్డ్స్ రావడం జరుగుతుంది అని బాన్సువాడ మండల విద్యాధికారి పి.నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## రుపతిలో జరిగే జాతీయ సదస్సుకు కన్స్యూమర్ రాష్ట్ర ప్రతినిధులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

26న తిరుపతిలో జరిగే నేషనల్ సెమినార్ కు కన్స్యూమర్ రైట్స్ అండ్ ఇట్ అండ్ ఫుడ్ సదస్సుకు రాష్ట్ర ప్రతినిధులు, జాతీయ ప్రతినిధులు హాజరవుతున్నారని ఏ.ఐ.సీ.డబ్ల్యూ.సీ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రాజుల రామనాథం తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు సీసీఐ నేషనల్ చైర్మన్ డాక్టర్ అనంత శర్మ, ఏఐసీడబ్ల్యుసి, జాతీయ చైర్మన్ విఖ్యాత్ సేనై అధ్యక్షతన జరిగే సెమినార్ కు రాష్ట్ర నాయకులు, జాతీయ నాయకులు సాంబారాజు చక్రపాణి, సీసీఐ నేషనల్ జనరల్ సెక్రెటరీ, మొగిలిచర్ల సుదర్శన్ సిసిసి సౌత్ జనరల్ సెక్రెటరీ, రాష్ట్ర నాయకులు ఏ సి డబ్ల్యూ సి తెలంగాణ జనరల్ సెక్రెటరీ రాజుల రామనాథం, సిసిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సందు ప్రవీణ్, సిసిసి సౌత్ ఇండియ వైస్ ప్రెసిడెంట్ తంగెనపల్లి శ్రీనివాస్ ఈ సెమినార్ లో పాల్గొననున్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో వస్తువు సేవల నాణ్యత, బంగారు, వెండి ఆభరణాలపై హాల్ మార్కింగ్ విధానము వినియోగదారుల సమస్యలు ఎలా పరిష్కరించాలి, వినియోగదారుల సంఘాలు నిర్వహించే ఫిర్యాదుల పరిష్కారం, వినియోగదారుల కమిషన్ ( వినియోగదారుల కోర్టు ) ల ప్రాధాన్యతలు తదితర విషయాలపై వినియోగదాల సమైక్య ఈ సదస్సులో వివరించడం జరుగుతుందన్నారు. వాటిని ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఈ సెమినార్ లో వివరించడం జరుగుతుందన్నారు.

## కేటీఆర్ పుట్టినరోజున మొక్కలు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ





బాన్సువాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ అద్వర్యంలో గురువారం నాడు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజి ఐటి షాకా మత్యులు, కల్వకుంట్ల తారక రామారావు( కేటీఆర్) జన్మదినం సందర్బంగాబాన్సువాడఅంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్చేసిఅంబేద్కర్ చౌరస్తా ,తడ్కోల్ చౌరస్తావద్దపూల మొక్కలు పంపిని చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమములో స్థానిక బారాస పార్టీ నాయకులు మోచి గణేష్, రమేష్ యాదవ్, సాయిబాబా, బోడ చందర్,గాండ్ల కృష్ణ,శివ సూరి, చాకలి మహేష్, చాకలి సాయిలు, కొండని రాము,శంకర్, సంజయ్ యాదవ్, పోల్కం గోపాల్,నాగరం సంజీవ్, సంగోజిపేట్ రాజు, నర్సింలు, జావీద్, సమీర్,గౌస్, మౌలా,బోర్లం సంజీవ్, తదితరులు, పల్గొన్నారు.

TIMES OF VARTHA (25-07-2025)_times of varha main (13-2).qxd 7/25/2025 6:40 AM Page 4



# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యం లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మనోవికాస్ పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టి, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో చెట్టు ను నాటి, కేటీఆర్ కు జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఏరియాలోని పలు గనులు, విభాగాలలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ ఆధ్వర్యంలో టిబిజికేఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి, మిఠా యిలు పంచిపెట్టి, సంబరాలు నిర్వహించారు. మనోవికాస్ పాఠశాల నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ హాజరై, వేడుకల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జే రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అందరికీ స్ఫూర్తినిచ్చేలా కేసిఆర్ నేతృత్వంలో ఆయన తనయుడు కేటీఆర్ పోరాట నిర్వహించారని గుర్తు చేశారు. అదేవిధంగా రాష్ట్ర ఆవిర్భావం అనంతరం రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఆ రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లారన్నారు. మున్సిపల్ శాఖ మంత్రిగా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలను దేశం గర్వించే విధంగా అభివృద్ధి పదంలో తీసుకోవడంలో కేటిఆర్ కృషి ఎనలేనిదని కొనియాడారు. ఐటీ రంగంలో సైతం తనదైన ముద్ర వేస్తూ, రాష్ట్రాన్ని ఐటి రంగంలో మేటిగా తీర్చిదిద్దడంలో కేటిఆర్ కీలకపాత్ర పోషించారని తెలిపారు. ఐటి రంగ విస్తరణతో రాష్ట్రంలో సుమారు 20 లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి లభించిందని తెలిపారు. కేటీఆర్ సేవలను ప్రతిపక్ష పార్టీలు సైతం ప్రశంసించాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, బిఆర్ఎస్, టిబిజికేఎస్ నాయకులు బండారి సూరిబాబు, మద్ది శంకర్, బత్తుల శ్రీనివాస్, ఓ రాజశేఖర్, బడికెల సంపత్ కుమార్, మొగురం శ్రీనివాస్, తోట సురేందర్, బట్టు రాజ్ కుమార్, బర్ల సదానందం, కొంగల తిరుపతిరెడ్డి, పల్లె నర్సింగ్, రామసాని శేఖర్, సాగర్ సీపెల్లి, కనకం రవీందర్, తొగరి వెంకన్న, లింగమూర్తి, బిఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు, వార్డ్ అధ్యక్షులు, యువజన, విద్యార్థి, సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మండల ఆధ్వర్యంలో....

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు గురువారం బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదిల్ పేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆదిల్ పేట గ్రామంలోని పాఠశాలలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ జడ్పిటిసి వేల్పుల రవి, మాజీ ఎంపీపీ మంగ శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఎల్ రాజ్ కుమార్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు నజీర్, నాయకులు రవీందర్ రావు, సంకె శ్రీనివాస్,పెంచాల మధు, రాములు, రవి నాయక్, చిరంజీవి, సుగుణాకర్ రావు, వెంకటస్వామి, తిరుపతి, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# పట్టణంలో ఉపాధి హామీ పనులను కల్పించి పేదలను ఆదుకోవాలి

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ పట్టణంలో ఉపాధి హామీ పనులను కల్పించి పేదలను ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు డిమాండ్ చేశారు. నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యం లో పార్టీ కార్యకర్తలకు రెండు రోజుల శిక్షణా తరగతుల్లో భాగంగా పార్టీ కార్యాలయంలో శిక్షణ తరగతులను సిపిఎం నగర కార్యదర్శి సుజాత అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ గ్రామాల్లో పనులు తగ్గిపో వడంతో పేద ప్రజలు పట్టణాలకు వలసలు పెరుగుతున్నారని పట్టణాల్లో కూడా ఉపాధి లభించక అనేకమంది పేదలు ఇబ్బందులతో కుటుంబ పోషణ కు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, ఉపాధి అవకాశాలను పెంచటానికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పట్టణాల్లో కూడా ఉపాధి హామీ పనులను ప్రారంభించి ప్రజలను ఆదుకోవాలన్నారు. తద్వారా పేదరికం కొంతైనా తగ్గి వారికి ఉపశమనం కలుగుతుందని ఆయన డిమాండ్ చేశారు. అనేక శివారు కాలనీలో మురికి వాడల్లో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కేటాయించే నిధులు వర్గాలు నివసించే ప్రాంతాల్లోనే ఖర్చు పెట్టడం ద్వారా మురికివాడల్లో తాగునీరు దొరకక మురికి కాలువలు నిర్మించలేక మురికి నీరు రోడ్లపైనే ప్రవహిస్తూ ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. అంతేకాకుండా విద్యుత్ సదుపాయం లేక రాత్రుల్లో సంఘవిద్రోహ శక్తులకు అడ్డాలుగా మారుతున్నాయని ఆయన వాపోయారు. కేంద్ర ప్రభుత్వం ఒకవైపు గ్రామీణ పేదల ఉపాధి హామీ పనులకే నిధులు తగ్గించటం సరైనది కాదని కేవలం కంపెనీలకు సంపదను కట్టబెట్టడం కాకుండా ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని, ప్రధానంగా విద్య వైద్య సదుపాయాలను ప్రభుత్వం నిర్వహించాలని, తద్వారా పేదలకు కొన్ని ఖర్చులు తగ్గే అవకాశం ఉంటుందన్నారు. అందుకొరకు ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడానికి ప్రజలు పోరాటాలు నిర్వహించాలని తెలిపారు. పేదరిక నిర్మూలనకు ఉపాధి హామీ పనులను ప్రారంభించడానికి నిధులను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే అనేక గ్రామాలను విలీనం చేయటం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఉపాధి హామీ పనులు కూడా తగ్గిపోతున్నాయని, ఫలితంగా పేదరికం మరింత పెరుగుతుందని ఆయన అన్నారు. పట్టణాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు కోసం దళారులు అధికార పార్టీ కార్యకర్తలు లబ్ధిదారుల వద్ద పదివేల నుంచి 50 వేల రూపాయల వరకు డిమాండ్ చేస్తూ డబ్బులు ఇచ్చిన వారికే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని పైరవీలు చేస్తున్నారని, దాని మూలంగా అర్హులైన పేదలు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవటానికి అవకాశం లేకుండా పోతుందని ఆయన అన్నారు. ఉత్తం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు జరపటానికి కృషి చేయాలని అందుకు ప్రజలు ప్రభుత్వ హామీల అమలు కొరకు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు నరేష్, అనిత, దీపిక, కార్యకర్తలు శ్రీదేవి, రేఖ, యశోద, అమృత, స్వప్న, సంధ్య, శంషుద్దీన్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# 26న ఉచిత క్యాన్సర్ స్కానింగ్ పరీక్షలు

టైమ్స్ అఫ్ వార్త-బిక్కనూర్/కామారెడ్డి




జిల్లా కేంద్రంలో నిర్వహించే ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని కిమ్స్ ఆస్పత్రి సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డా.మధు దేవర శెట్టి సూచించారు. గురువారం ఆయన స్థానిక రోటరీ క్లబ్ భవనంలో మీడియాతో మాట్లాడారు. ఈనెల 26న కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో కళాభారతి ఆడిటోరియంలో ఉచిత కంటి పరీక్షను నిర్వహిస్తున్నట్లు వివరించారు.క్యాన్సర్‌ను ముందుగా గుర్తిస్తే చికిత్స చేసుకునే అవకాశం ఉందన్నారు. కొత్త టెక్నాలజీతో క్యాన్సర్ ట్రీట్మెంట్ సులభమైందన్నారు. క్యాన్సర్ పరీక్ష చేసుకోవడానికి భయపడవద్దని సూచించారు. క్యాన్సర్‌ను పూర్తిగా అరికట్టలేమని, తగ్గించే ప్రయత్నం చేయవచ్చన్నారు. క్యాన్సర్ లక్షణాలు అనేక రకాలుగా ఉంటాయన్నారు. రొమ్ములో గడ్డలు కావడం, నోటిలో గడ్డలు కావడం, ఎక్కువకాలం దగ్గు ఉండటం లాంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు. క్యాన్సర్ స్క్రీనింగ్ ద్వారా మామోగ్రఫీ ఎక్స్ రే, ఎండోస్కోపి, అల్ట్రా సౌండ్ లాంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.సాధారణంగా ఈ పరీక్షలు చేసుకుంటే రూ.17,100 ఖర్చు అవుతుందని, ప్రస్తుతం ఈ క్యాంప్ ద్వారా ఉచితంగా చేసుకోవచ్చన్నారు. పరీక్షకు వచ్చే ముందు తినకుండా రావాలని సూచించారు. రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి, ఐఎంఏ వారి సహకారంతో ఈ క్యాంప్ నిర్వహిస్తున్నామన్నారు. ఉచిత క్యాంప్ కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శంకర్, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ జైపాల్ రెడ్డి, ఐఎంఏ సెక్రెటరీ డా. అరవింద్, రోటరీ సెక్రటరీ కృష్ణహరి, డా.గీరెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

**గ్రామాలలో విరివిరిగా ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలి**

**సిరికొండలో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీలు**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ పాఠశాలల పరిశీలన**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / సిరికొండ



సిరికొండ మండల కేంద్రంలో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ముందుగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. హాజరు పట్టిక ప్రకారం వైద్యాధికారి, సిబ్బంది విధుల్లో ఉన్నారా లేదా అని పరిశీలించారు. పీ.హెచ్.సీ ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి మెడికల్ ఆఫీసర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల ఔషధాలు సరిపడా అందుబాటులో ఉండాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామాలలో విరివిరిగా ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. మధ్యాహ్న భోజనం కోసం వండిన ఆహార పదార్థాలను పరిశీలించి, మెనూ ప్రకారం ఉన్నాయా అని తనిఖీ చేశారు. నీటి వసతి, టాయిలెట్స్, తరగతి గదులను పరిశీలించి, బడులలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను గమనించారు. ఇంకనూ ఏమైనా మౌలిక వసతులు అవసరం ఉన్నట్లయితే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ప్రతిపాదనలు సమర్పించాలని ఎంఈఓ రాములుకు, ప్రధానోపాధ్యాయులు సతీశ్, నరేష్ లకు సూచించారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు వచ్చాయా అని ఆరా తీశారు. ప్రభుత్వ బడులలో మెరుగుపడిన సదుపాయాలు, నాణ్యమైన విద్యా బోధన గురించి వివరిస్తూ, విద్యార్థుల ప్రవేశాలు గణనీయంగా జరిగేలా చొరవ చూపాలన్నారు. తరుచూ బడికి గైర్హాజర్ అయ్యే విద్యార్థులను గుర్తిస్తూ, క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ పాఠశాలల నిర్వహణ మరింతగా మెరుగుపడేలా అంకితభావంతో కృషి చేయాలని హెచ్.ఎంలకు హితవు పలికారు. గ్రామాభివృద్ధి కమిటీ తోడ్పాటుతో విద్యార్థులకు ఐడీ కార్డులు, క్రీడా దుస్తులు సమకూర్చడం పట్ల కలెక్టర్ అభినందించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# నిర్ణీత గడువు లోగా దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా కృషి చేయాలి

**ఎరువులు పక్కదారి పట్టకుండా గట్టి పర్యవేక్షణ జరపాలి**

**అర్హులైన లబ్ధిదారులకు 2 బిహెచ్కె కేటాయించేలా చర్యలు తీసుకోవాలి**

**కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నిర్ణీత గడువు లోగా దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా కృషి చేయాలి సమంత అధికారులకు జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. గురువారం కలెక్టర్ సిరికొండ మండలాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యల గురించి తహసీల్దార్ రవీందర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజువారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుని నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి అమలులో జిల్లాను ముందంజలో నిలిపేలా చిత్తశుద్ధితో పని చేయాలని హితవు పలికారు. కొత్త రేషన్ కార్డులు, పేర్ల నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ అర్హులకు ఆమోదం తెలుపాలని అన్నారు. ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం ఎల్ఆర్ఎస్ కింద నిర్ణీత రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు సత్వరమే ప్రభుత్వం ప్రొసీడింగ్స్ అందించాలన్నారు. కాగా, పీఏసీఎస్ ఎరువుల గోడౌన్ ను సందర్శించి ఎరువుల నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. ఎరువులు పక్కదారి పట్టకుండా గట్టి పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. వివిధ నిర్మాణ దశలలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ సందర్శించి, త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు సూచించారు. ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వ పరంగా అవసరమైన తోడ్పాటును అందిస్తున్నామని గుర్తు చేశారు. అనంతరం రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణ సముదాయాన్ని సందర్శించి, అర్హులైన లబ్ధిదారులకు వాటిని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ మనోహర్ రెడ్డికి సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# కేటీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బిగాల

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుకు నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులో నిర్వహించిన కేటీఆర్ పుట్టినరోజు వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ ను శాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకే అందజేసి బర్త్ డే విషెస్ తెలిపారు.

# బంజార ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ




టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

బంజార ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ గురువారం మాక్లూర్ కేంద్రంలో ఆవిష్కరించారు. ఆల్ ఇండియా బంజారా సేవాసంఘ్ నిజామాబాద్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో 27 -07 - 2025 ఆదివారం ఉదయం 11.00 గంటలకు నిజామాబాద్ బృందావన్ గార్డెన్ హైదరాబాద్ రోడ్డు (ఈనాడు ఆఫీస్ దగ్గర.) ఉంటుందని నిజామాబాద్ జిల్లా ఎఐబిఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి కేతావత్ పీర్సింగ్ నాయక్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి తాండా నాయక్, కారోబారి, గుడిపూజారులు,తాండా పెద్దలు,గ్రామ కార్యవర్గ, మండల కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, రాష్ట్రకార్యవర్గ సభ్యులు, మహిళలు,సకాలంలో విచ్చేసి బంజారా ఆత్మీయ సమ్మేళ నమును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జె.ఓమాజీ(సవాయిరామ్), రవిప్రకాష్, మాజీ సర్పంచ్ గంగాధర్, జైల్సింగ్, రామవత్ సురేష్,శర్మన్, బూమానాయక్, రాంచందర్,తదితరులు పాల్గొన్నారు.

# అర్సపల్లి ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలి

**యుఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి మహేష్ డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల అర్సపల్లి ప్రభుత్వ హైస్కూల్లో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ అర్సపల్లి ప్రభుత్వ హైస్కూల్ అనేక సమస్యలకు నిలయంగా మారిందని అన్నారు. మధ్యాహ్న భోజనంలో కూడా నాణ్యత లోపం ఉందని, బియ్యం వండిన తర్వాత మెత్తగా కావడం జరుగుతుందని, లేదా కొన్ని సందర్భాల్లో సరిగ్గా ఉడకకపోవడం వలన విద్యార్థులు కడుపునిండా భోజనం చేయడం లేదని సర్వేలో తేలింది అన్నారు. అక్కడున్న స్కూల్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లగా వారు ఈ సమస్యను పరిష్కరించే కృషి చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. అదేవిధంగా కిటికీలకు దోమతెర లేకపోవడం వల్ల దోమల బెడద విద్యార్థులకు ఎక్కువ అయ్యిందని, తాగునీటి సమస్య, పరిశుభ్రంగా లేని బాత్ రూమ్స్ వలన విద్యార్థులు తరచు ఇబ్బందులు పడుతూ అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. అదేవిధంగా తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు 200 పైగా ఉండటం వలన తరగతి గదులు సరిపోవడంలేదని, గతంలో అక్కడున్న సిబ్బంది ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లగా అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో అర్సపల్లి హై స్కూల్ ను సెలెక్ట్ చేసినప్పటికీ కొంత పనులు చేసిన తర్వాత కాంట్రాక్టర్ నిధులు రావడం లేదని మధ్యలోనే పనులు ఆపేయడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. అంతేకాకుండా



స్కూల్ చుట్టూ ఉన్న కాంపౌండ్ వాల్ ఎత్తు చిన్నగా ఉండటం వలన రాత్రివేళలో ఆకతాయిలు వచ్చి మద్యం సేవించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలోనే పబ్లిక్ జిమ్ ఏర్పాటు చేయడం వలన కూడా విద్యార్థులకు ఆట స్థలానికి ఇబ్బంది అవుతుందని, సరిగ్గా ఆటలు కూడా ఆడించడం లేదని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నగర సహాయ కార్యదర్శి మహేష్, నగర నాయకులు విశాల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (25-07-2025)_times of varha main (13-2).qxd 7/25/2025 6:40 AM Page 5



# గ్రామపాలన అధికారి పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో జూలై 27న జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగనున్న గ్రామపాలన అధికారి పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి జిల్లా విద్య, విద్యుత్, వైద్య, ఆరోగ్య, సర్వే, పోలీస్, తహశీల్దార్, మున్సిపల్ కమీషనర్ లతో గ్రామపాలన అధికారి పరీక్ష, లైసెన్స్ సర్వేయర్ల పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జూలై 27న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు గ్రామపాలన అధికారులు, లైసెన్స్ సర్వేయర్లకు, మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు లైసెన్స్ సర్వేయర్లకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష నిర్వహణలో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జవాబు పత్రాల తరలింపు, స్ట్రాంగ్ రూమ్, పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షించాలని, పరీక్ష రోజున ఉదయం పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టాలని, వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్యులు, సిబ్బందిని నియమించి, అవసరమైన మందులు, హెల్త్ కిట్లు అందుబాటులో ఉంచాలని, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య నిర్వహణ, మంచిర్యాల మండల తహశీల్దార్ ఆధ్వర్యంలో జెఎన్టియు నుండి పోలీసు శాఖ సమన్వయంతో పరీక్ష సామాగ్రి తీసుకువచ్చి పోలీసు భద్రత మధ్య ఉంచాలని సూచించారు. ముఖ్య పర్యవేక్షకుల ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రంలో అభ్యర్థులు కూర్చునే విధానం, వెలుతురు, పారిశుద్ధ్యం, త్రాగునీరు, ఇతర మౌళిక సదుపాయాలు పర్యవేక్షించాలని, సరిపడా సిబ్బందిని నియమించుకోవాలని, నిబంధనల ప్రకారం పరీక్షా సామాగ్రిని తీసుకోవాలని, జవాబు పత్రాల సీలింగ్, లేబులింగ్, ప్యాకింగ్ ప్రక్రియను పరీక్షల పరిశీలకుల సమక్షంలో పూర్తి చేసి జిల్లా కలెక్టర్ కు నివేదిక అందించాలని తెలిపారు. పరిశీలకులు, సిట్టింగ్ స్క్వాడ్ సమన్వయంతో పరీక్ష కేంద్రం నియంత్రణ, అభ్యర్థులకు సంబంధించిన ఎంప్లాయి ఐడి, హాల్ టిక్కెట్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని, పరీక్ష నియమ, నిబంధనలను పకడ్బంధీగా అమలు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో పరీక్ష తేది, సమయం, పరీక్ష కేంద్రం, నిబంధనలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. జిల్లాలో నిర్వహించే గ్రామ పాలన అధికారి పరీక్షకు 70 మంది అభ్యర్థులు, లైసెన్స్ సర్వేయర్ల పరీక్షకు 156 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని, పరీక్ష సమయంలో పరీక్షా కేంద్రం సమీపంలో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు చేయడం జరుగుతుందని, 5 మంది కంటే ఎక్కువ మంది గుంపుగా ఉండకూడదని, పరీక్షా కేంద్రం సమీపంలో జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష రోజున 9 గంటల నుండి పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, 10 గంటల తరువాత ఎవరిని అనుమతించడం జరగదన్నారు. మొబైల్ ఫోన్, టాబ్లెట్స్, పెన్ డ్రైవ్స్, బ్లూటూత్ పరికరాలు, చేతిగడియారాలు, కాలిక్యులేటర్స్, లాగ్ టేబుల్స్, వాలెట్లు, పర్సులు, నోట్స్, చార్ట్స్, లూస్ షీట్స్, రికార్డింగ్ పరికరాలు, హ్యాండ్బ్యాగ్స్, జోలాస్, పౌచెస్, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగదని, పరీక్షా కేంద్రం వద్ద ఎలాంటి క్లాక్ రూమ్, స్టోరేజ్ సదుపాయం కల్పించడం జరుగదని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష ముందు రోజు తమ పరీక్షా కేంద్రాన్ని సందర్శించాలని, అభ్యర్థులు బ్లూ, బ్లాక్ బాల్ పాయింట్ పెన్స్, హాల్ టిక్కెట్, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు లను మాత్రమే తమ వెంట తెచ్చుకోవాలని తెలిపారు. జిల్లాలో పరీక్షలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సీఎస్ఐ చర్చ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం సత్యనారాయణపురం లో 10 లక్షల వ్యయంతో నిర్మించిన సి ఎస్ ఐ చర్చినీ గురువారం నాడు తమ చేతుల మీదుగా ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు, పోచారంశ్రీనివాసరెడ్డి .ఈసర్భంగా పోచారం మాట్లాడుతూ భారతదేశం భిన్నమతాల, కులాల సమూహం. మన ఆచారాలనుగౌరవిస్తూ, ఇతరులఆచారాలను సైతం గౌరవించడం మానవత్వం. సమాజానికి శాంతి, ప్రేమను ప్రభోదించినశాంతి దూత ధైవకుమారుడు యేసుక్రీస్తు బోధనలుమానవాళికిమార్గదర్శకాలు అని తెలియజేసారు.ఎలాంటి ప్రకృతి వైపరీత్యాలు లేకుండా శాంతి, సామరస్యాలను పాటిస్తూ సమస్తమానవాళికి సుఖ, శాంతులను అందించాలని ఏసుక్రీస్తుప్రభువును కోరారు. ఈ కార్యక్రమంలో వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా తోపాటు మండల మాజీ ప్రజా ప్రతినిధులు, క్రైస్తవ సోదరులు, తదితరులు, పాల్గొన్నారు.

# చలో కామారెడ్డి అలై బలై సభను జయప్రదం చేయగలరు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

27న కామారెడ్డి లో జరిగే రాజ్యాంగ పరిరక్షణ బహుజన ఆలైబలై సభను జయప్రదం చేయగలరని బాన్సువాడ అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు దేశాయ్ పేట్ బిచ్కుంద ప్రశాంత్ కుమార్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎన్. నర్సింలు, బాన్సువాడ డివిజన్లోని అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు సంఘ సభ్యులందరికీ కోరారు .కామారెడ్డి లో జరిగే అలైబలై సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి , బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ,ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్, జుక్కల్ ఎమ్మెల్యే తోటలక్ష్మీకాంతరావులువస్తున్నటువంటి ఈ సభను భారీ ఎత్తున విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం డివిజన్ ఉపాధ్యక్షులు మమ్మీ చిన్న సాయిలు, కొత్త బాద్ మాజీ సర్పంచ్ సాయిలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్ర మోహన్, అంబేద్కర్ సంఘం డివిజన్ నాయకులు మన్నె నాగభూషణం, కాలే సాయిలు, పరిమళ సాయిలు, బోర్లం మాల మహానాడు కోశాధికారి పోతురాజు సాయిలు, భయ్యని కృష్ణ, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, వైద్య రంగాన్ని అభివృద్ధి చేస్తూ ఆసుపత్రులలో అవసరమైన అన్ని వసతులు కల్పించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున విష జ్వరాలు, అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులతో సీజనల్ వ్యాధులపై తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు, రోగులకు అందించే చికిత్సలు, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సదుపాయాలపై సమీక్షించారు. అనంతరం మండలంలోని ముత్యంపల్లి గ్రామపంచాయతీ ఆదర్శ పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, హాజరు పట్టికలను పరిశీలించి, పాఠశాలలో వంటశాల అవసరం తెలుసుకొని మంజూరు చేయాలని తెలిపారు. 10వ తరగతి 2 బ్యాచ్ విద్యార్థులకు స్వయంగా పాఠాలు నేర్పించి, విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందుతున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి, మౌళిక సదుపాయాల వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలకు అవసరమున్న మూత్రశాలలను మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని, భోజనశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని గుత్తేదారును ఆదేశించారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. దేవాపూర్ లోని బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి, భోజనశాలను సందర్శించి, పద్దతి ప్రకారంగా విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని తెలిపారు. ఆర్ఓ ప్లాంట్ ను పరిశీలించి, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని సూచించారు. మల్కపల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి, ఉపాధ్యాయులు, అధికారులకు పలు సూచనలు చేశారు. రేకులగూడ ఆశ్రమ పాఠశాలను సందర్శించి, పరిసరాలను పరిశీలించారు. మురుగునీటి వ్యవస్థ, ఇంకుడు గుంత ఏర్పాటు అంశాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా మంజూరు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఆదేశించారు. గ్రామంలోని బావిని పరిశీలించి, బావికి అవసరమైన మరమ్మత్తులు చేపట్టి, చుట్టూ ఫెన్సింగ్ తో ఎవరు లోనికి రాకుండా పైన కప్పు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పురుషోత్తం నాయక్, ఆశ్రమ పాఠశాల ప్రత్యేక అధికారి నీరటి రాజేశ్వరి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్, మండల పంచాయతీ అధికారి సర్దార్ అలీ, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అఖండ హరినామ సప్తలో పాల్గొన్న బిజెపి నాయకులు...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలో మేరు సంఘం ఆధ్వర్యంలో ఏడు రోజుల నుండి నిర్వహిస్తున్నటువంటి అఖండ హరినామ సప్త గులాల్ భజన ముగింపు కార్యక్రమంలో పండరీపూర్ మహారాజులను శాలువతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొత్తకొండ భాస్కర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పైడిమల లక్ష్మీనారాయణ, బిజెపి జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉమేష్, చీకట్ల రాజు, గంగారాం, తదితరులు, పాల్గొన్నారు.

# పెద్ద మల్లారెడ్డిలో నూతన రేషన్ కార్డుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



బిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి లో గురువారం రేషన్ కార్డులను పంపిణీ చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని చెప్పారు. రేషన్ కార్డు లేని వారికి కార్డులు అందజేయున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బిక్కనూరు మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, మాజీ ఎంపీపీ గాల్ రెడ్డి, నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టెంట్ హౌస్ స్వామి, యూత్ అధ్యక్షులు శ్రీరామ్ వెంకటేష్, లింబాద్రి,సుదర్శన్ పెద్ద మల్లారెడ్డికాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్ల శ్రీనివాస్, పిల్లి సంతోష్, పుట్ట బాలు, ఇటిక్యాల బాగా రెడ్డి, ఇటిక్యాల సురేందర్ రెడ్డి, ఇటిక్యాల వెంకటేశ్వర రెడ్డి,ఈశ్వర్ రెడ్డి, బుడ్డ బుచ్చయ్య, నట్ట లింగం, మంగలి నర్సింలు, మంగలి బాబు, విట్టల్ రెడ్డి, తిప్పని ఇస్తారి, మన్నే శ్రీనివాస్, బుడ్డ శ్రీనివాస్, ఆకుల నర్సింలు,తదితడు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మి,గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు.

# బిక్కనూర్ మండల సమైక్య సమావేశం




టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండల సమైక్య సమావేశంలో ఏపీడి విజయలక్ష్మి మాట్లాడుతూ వృద్ధుల సంఘాలు, వికలాంగుల సంఘాలు మరియు కిషోర బాలికల సంఘాలు తయారు చేసి బ్యాంక్ లో ఖాతాలు తీయించాలి. బ్యాంక్ లింకేజ్ మరియు స్త్రీ నిధి ద్వారా తీసుకొనే వారు జీవనోపాదులకు ఇవ్వాలని తెలియజేయడం జరిగింది. పాడి రైతులకు గేదెలు కొనుగోలు చేసే దిశగా ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. లోన్ బీమా పథకం అమలు గురించి సంఘ సభ్యులకు తెలియాలి. ఇందిరమ్మ ఇళ్లకు లోన్ లు ఇచ్చి వారికి ఆర్థిక భరోసా కల్పించాలని తెలియజేయడం జరిగింది. నిరక్షరాస్యత నిర్మూలన కొరకు ప్రభుత్వం చేపడుతున్న ఉల్లాస్ కార్యక్రమం ద్వారా మహిళా సంఘాల ద్వారా 100% అక్షరాస్యత సాధించాలని గ్రామ సంఘం అధ్యక్షురాల్ల కు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్త్రీ నిధి ఆర్ఎం, కిరణ్, ఐకెపి ఎపిఎం, శ్రీనివాస్,ఎమ్మెస్ అధ్యక్షురాలు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యను ఉంటే ఫిర్యాదు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



బిక్కనూరు మండలంలో ఎక్కడైనా విద్యుత్ సమస్యలు ఉంటే 1912 నంబర్ కు ఫిర్యాదు చేయాలని మండల విద్యుత్ శాఖ ఏఈ సంకీర్త్, తెలిపారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు వస్తున్నందున విద్యుత్ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుతం వ్యవసాయ బావులవద్ద వారి వరినాట్లు వేసే రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు ఎవరు ముట్టుకోవద్దని చెప్పారు.

# కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



భిక్కనూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక లో 58మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ జరిగింది అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి సిఎంఆర్ఆఫ్ చెక్కులు 40 లబ్ధిదారులకు పంపిణీ కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మార్వో సునీత,ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్ ,మండల జనరల్ సెక్రెటరీ తిరుమలేష్ ,పొన్నాల రంజిత్ ,ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి ,రాజశేఖర్ రెడ్డి ,నర్సింహులు ,సీనియర్ సభ్యులు రెడ్డి, రమేష్ రెడ్డి, బసవ రెడ్డి, నాయకులు గ్రామ అధ్యక్షులు బిజెపి నాయకులు లబ్ధిదారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



TIMES OF VARTHA (25-07-2025)_times of varha main (13-2).qxd 7/25/2025 6:40 AM Page 6

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి

**సంబంధిత అధికారుల సమీక్ష సమావేశంలో**

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్




ప్రభుత్వ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో కలెక్టర్ గురువారం ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు, వన మహోత్సవం, భారీ వర్ష సూచనల నేపథ్యంలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపు, టీబీ ముక్త్ భారత్ అభియాన్, డబుల్ బెడ్ రూం అంశాలపై మండల, నియోజక వర్గాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లాలో 51 లక్షల పైబడి మొక్కలు నాటాల్సి ఉన్నందున, లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆయా శాఖల వారీగా రెండు రోజులలో నిర్దేశిత లక్ష్యాలకు మించి మొక్కలు నాటించాలని ఆదేశించారు. అన్ని మండలాల్లో వన మహోత్సవం లక్ష్య సాధన జరగాలని అన్నారు. ఇంటి అవసరాల కోసం మొక్కలు తీసుకెళ్లిన వారు కూడా వారివారి ఇళ్ల ఆవరణలో 24 గంటల లోపు మొక్కలు నాటేలా పర్యవేక్షణ జరపాలన్నారు. కాగా, భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ చేసిన సూచనల దృష్ట్యా, అవసరమైన ప్రాంతాలలో ముందస్తుగానే అప్రమత్తతతో కూడిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇదివరకు అతివృష్టి సమయాలలో తీసుకున్న చర్యలను సమీక్షించుకుని, ప్రస్తుతం కూడా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. వర్షాల వల్ల ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు ప్రజలు సమాచారం అందించవచ్చని, 24/7 సిబ్బంది అందుబాటులో ఉండి సమాచారం స్వీకరిస్తారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు చేపట్టేలా వారికి ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలని, ఈ సందర్భంగా అక్రమాలకు తావులేకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. లబ్దిదారులకు ఐకేపీ, మెప్మా ద్వారా రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లను అర్హులైన వారికి కేటాయించే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కాగా, లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను జిల్లాలో అధిక విస్తీర్ణంలో రైతులు సాగు చేసేలా ప్రోత్సహించాలని సూచించారు. వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేయడం వల్ల సమకూరే లాభాలు, ప్రభుత్వ సబ్సిడీ, గిట్టుబాటు ధర, దీర్ఘకాలిక లాభాలు, కోతుల బెడద లేకపోవడం వంటి అంశాలను రైతులకు సూచించాలని అన్నారు. జిల్లాలో 3500 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేయాల్సి ఉండగా, 1242 ఎకరాలలో మాత్రమే ఈ పంట సాగుకు రైతులు ముందుకు వచ్చారని, మిగతా లక్ష్య సాధన కోసం అంకిత భావంతో కృషి చేయా లని సూచించారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ, జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను విరివి రిగా నిర్వహించాలని, పాజిటివ్ వచ్చిన వారు క్రమం తప్పకుండా చికిత్స చేయించుకునేలా పక్కా గా పర్యవేక్షణ జరపాలన్నారు. వారికి స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారంతో ఆరు నెలల పాటు పోషణ్ కిట్లు అందించేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులను నియంత్రించేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా విష జ్వరాలు వంటివి ప్రబలితే, పరిసర ప్రాంతాల వారికి కూడా రక్త పరీక్షలు నిర్వహించాలని, పారిశుధ్య పనులు, ఫాగింగ్ పక్కాగా జరిగేలా చూడాలన్నారు. ఇదిలాఉండగా, అసంపూర్తిగా ఉన్న పాఠశాలల అదనపు తరగతి గదులు, అంగన్వాడీ భవనాలు, పీ. హెచ్.సీ, హెల్త్ సబ్ సెంటర్ల భవనాలు వంటి వాటిని త్వరితగతిన పూర్తి చేసి సంబంధిత శాఖలకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, శాఖల అధికారులున్నారు.

# నమ్మించి మోసం చేసిన నా భర్త పై చర్యలు తీసుకోండి

**మరో మహిళతో వివేహితర సంబంధం కొనసాగిస్తున్న భర్తపై చర్యలు తీసుకోండి..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ఆమె వయసు పదహారేళ్లు..బాలిక ఎస్సీ వర్గానికి చెందినది. ఆ చిన్నతనంలోనే మాయమాటలు చెప్పి ఓ కామాంధుడు ఆమెపై కన్నేశాడు. ప్రేమ పెళ్లితో మోసం చేశారు . తనను పెళ్లి చేసుకుంటే రెండు ఎకరాల భూమితో పాటు, ఐదు తులాల బంగారం, ఉండడానికి ఇల్లు కట్టిస్తానని నమ్మించి ఆ బాలిక ప్రేమ పేరుతో వలలో వేసుకున్నాడు ఆ కామాంధుడు. ఇంకేముంది ఏడేళ్ల బాబుకు జన్మనిచ్చాడు. ఆ తర్వాత ఛీ పొమ్మంటున్నాడు. ఆయనను నమ్ముకుని బతుకుతున్న ఆ యువతి ఇప్పుడు రోడ్డు పాలవుతుంది. ఈ విషయంపై పలు మార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు స్పందించకపోవడంతో, ఆ యువతి ఏడేళ్ల బాలుడుతో తిండి తిప్పలు లేకుండా జీవనం గడుపుతుంది. వివరాల్లోకి వెళితే. . బీర్కూర్ కు చెందిన జ్యోతి ఎస్సీ వర్గానికి చెందినది. ఆమె 16వ ఏటా ఇదే గ్రామానికి చెందిన గంగపుత్ర సామాజిక వర్గానికి చెందిన నర్రా సాయిలు కన్నేశాడు . జ్యోతి కి మాయ మాటలు చెప్పి ప్రేమ వలలో వేసుకున్నారు. నన్ను పెళ్లి చేసుకుంటే రెండు ఎకరాల భూమి, ఐదు తులాల బంగారం, బాన్సువాడ లోఇంటి నిర్మాణం చేసి ఇస్తానని నమ్మించి జ్యోతి తో వివహితర సంబంధం కొనసాగించారు. వీధి ఇద్దరి కలియక వల్ల ఏడేళ్ల బాలుడికి జన్మనిచ్చింది ఆ జ్యోతి. ప్రస్తుతం నర్రా సాయిలు మరో మహిళతో వివేహితర సంబంధం కొనసాగిస్తూ, తనులు దూరం చేస్తున్నాడంటూ జ్యోతి ఆరోపిస్తుంది . తనకు మాయ మాటలు చెప్పి ప్రేమించి, తనతో కాపురం చేసిన నర్ర సాయిలు, ఇప్పుడు కాదంటూ తనను దూరం చేశాడని,హోగురువారం ఈ విషయంపై నర్రా సాయిలు నిలదీయగా, తనపై తన కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడ్డారని జ్యోతి ఆరోపించారు. తనకు న్యాయం చేయాలంటూ బీర్కూర్ పోలీసులకు గురువారం లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు .

# శ్రీ చైతన్య ప్రైవేటు పాఠశాలలో తరగతుల నిర్వహణకు డీఈఓ అనుమతి నిరాకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడపట్టణంలోని వీక్లీ మార్కెట్ వద్ద శ్రీచైతన్య స్కూల్ను అనుమతులు లేకుండానే ప్రారంభించారు. నర్సరీ నుంచి 7వ తరగతి వరకు క్లాసుల నిర్వహణకు అనుమతి కోరుతూ చేసిన ప్రతిపాదనను జిల్లా విద్యాధికారి అధికారి రాజు తిరస్కరించారు. హైకోర్టు ఆదేశాల మేరకు పాఠశాల ప్రతినిధులు చేసిన అభ్యర్థనను పునఃసమీక్షించిన అనంతరం డీఈవో ఈ నిర్ణయం తీసుకున్నారు. 2025-26కు గాను అనుమతుల కోసం గడువు ముగిసిన తర్వాత దరఖాస్తు చేశారని, 2022లో ఫారం- ఏ ఆధారంగా 2025%-%26కి అనుమతి చట్టపరంగా సాధ్యం కాదన్నారు. దరఖాస్తులో సమర్పించాల్సిన పలు డాక్యుమెంట్లు జత చేయని కారణంగా అనుమతి ఇవ్వడం లేదని ప్రొసీడింగ్ జారీ చేశారు.

**నిర్మాణ దశలోనే పాఠశాల భవన నిర్మాణం..**

పాఠశాల భవనం నిర్మాణ దశలో ఉందని, తరగతులు నిర్వహించడానికి అనుకూలంగా లేదన్నారు. 2022 అక్టోబర్లో చెల్లించిన చలాన్కు గడువు ముగిసిపోయిందన్నారు. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకొని స్కూల్కు 2025-26 విద్యా సంవత్సరానికి గుర్తింపు ఇవ్వలేమని చెప్పారు. తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, గుర్తింపు పొందిన పాఠశాలలోనే చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.

# కేటీఆర్‌కు బిఆర్ఎస్ నాయకుల విషెస్...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో బారాస పార్టీ మండల ఇన్చార్జి గాండ్ల మధు ఆధ్వర్యంలో గురువారం నాడు కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బారాస పార్టీ సీనియర్ నాయకులు దౌర్ సాయిలు, పార్టీ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# గాంధారి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఆరోగ్య శిబిరం..



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం ఆరోగ్య శిబిరం నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం విద్యార్థినులకు పరిసరాల పరిశుభ్రత, చేతులు కడుక్కునే విధానం, సీజనల్ వ్యాధులు వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శిల్ప, ఉపాధ్యాయ సిబ్బంది, పీహెచ్‌సీ సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులే సమాధానమా..?

**ఏఐపిఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు బొడ అనిల్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ప్రశ్నించడం నేరం కాదు.. హక్కు. విద్యార్థి సంఘాల నిరసనలు రేపటి చైతన్యానికి బీజం అవుతాయని ఏఐపిఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు బొడ అనిల్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థుల హక్కులను పక్కనపెట్టి నిరసన తెలుపుతున్న వారిపై అరెస్టులు చేసి దాడులు చేయడం తీవ్రంగా ఖండించదగిన చర్య అన్నారు. ఒక వైపు విద్యా శాఖ మంత్రిని ఇప్పటివరకు నియమించలేని స్థితిలో ప్రభుత్వం ఉండగా మరోవైపు విద్యార్థి సమస్యలపై ఎలాంటి స్పందన లేకుండా పోతుందని తెలిపారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రూ. 8000 కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, ఇది వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు పై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పథకంలో భాగంగా 237 పాఠశాలలకు గత రెండేళ్లుగా రూ. 150 కోట్ల నిధులు విడుదల కాలేదని, వెంటనే ఈ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆర్టీసీ బస్సు పాస్‌ల విషయంలో ప్రతి విద్యార్థికి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇది విద్యార్థతను అందుబాటులోకి తేవడంలో కీలకం అన్నారు. సంక్షేమ హాస్టళ్ల భవనాల విషయానికొస్తే ప్రస్తుతం అద్దె భవనాల్లో నడుస్తున్న సంక్షేమ హాస్టళ్లకు తక్షణమే సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ప్రభుత్వం విద్యార్థి సమస్యలపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# స్థానిక సంస్థలు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



భారతీయ జనతా పార్టీ బాన్సువాడ రూరల్ మండల స్థానిక ఎన్నికల కార్యశాల ,వర్క్ షాప్, మండల అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్త పనిచేయాలని కోరారు. జెడ్పిటిసి, ఎంపీటీసీ స్థానాలను అత్యధికంగా గెలుచుకుంటామని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రబారి చీదర సాయులు, అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు పైడిమల్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ దర్జీ మహేష్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అక్కం గారి దత్తు, నాగరాజు, సాయి రెడ్డి, సంతు పటేల్, సంజీవ్, సురేష్, సందీప్, పార్టీ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఇస్లాంపూర్‌లో ప్రభుత్వ పాఠశాలల పనితీరును పరిశీలన

**బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి....**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ ఇస్లాంపూరలోని ఎంపీ యుపిఎస్ ఉర్దూ మీడియం, ఎంపీపీ ఎస్తెలుగుమీడియం ,వీక్లీ మార్కెట్ ఎంపీపీ ఎస్ ఉర్దూ మీడియం, అరాఫత్ కాలనీ స్కూళ్లను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. అరాఫత్ కాలనీ, వీక్లీ మార్కెట్ లోనిపాతపాఠశాలలుశిథిలావస్థకు చేరినందున వాటిని కూల్చివేసి తిరిగి నిర్మాణంలో ఉన్నందున అట్టి పాఠశాలల విద్యార్థులను ఎంపీ యూపీఎస్ ఉర్దూ మీడియం ఇస్లాం పురాలో ఒకే దగ్గర మూడు స్కూళ్లను చేర్చి విద్యా బోధన జరుగుతోందని అందిన సమాచారం మేరకు పరిశీలన చేయడం జరిగింది .ఈ నూతన భవనముల నిర్మాణం గురించి ఉన్నతాధికారులకు , సంబంధిత అధికారులకు సమాచారం అందించి త్వరగా పూర్తి అయ్యేలా చూస్తామని సబ్ కలెక్టర్ తెలిపారు. సబ్ కలెక్టర్ వెంట మండల విద్యాశాఖ అధికారి పి, నాగేశ్వరరావు తోపాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు, ఉన్నారు.

# బొర్లంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ




బాన్సువాడ గ్రామీణ మండలం బొర్లం గ్రామంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను గురువారం నాడు గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో, తెలంగాణ అభివృద్ధి చెందడానికి కేటీఆర్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు , యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నసురుల్లాబాద్‌లో అడిషనల్ కలెక్టర్ పర్యటన

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ నియోజకవర్గం నసుర్లబాద్ మండల కేంద్రంలో గురువారం నాడు అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. అనంతరం సమీకృత భవనంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశమై అన్ని గ్రామాల ఓటర్ల జాబితాను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నసురుల్లాబాద్ ఎంపీడీవో రవీశ్వర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# కేటీఆర్ బర్త్డే.. రోగులకు పండ్లు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను బారాస నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాని ఐటీ రంగంలో గ్లోబల్ హబ్ గా మార్చిన నాయకుడు కేటీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మండలం బారాస నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# 'దీపావళి లోగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి'

**అవాస్ యోజన కింద ఇస్తున్న ఇళ్లపై ప్రధాని పేరు, ఫోటో ఉండేలా చూడాలి**

**నిజామాబాద్ అర్బన్ కు కేటాయించిన 3500 ఇళ్ళు లబ్ధిదారుకు ఇవ్వాల్సిందే**

**కాంగ్రెస్ ప్రభుత్వానికి డెడ్ లైన్ ప్రకటించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో వచ్చే దీపావళి లోగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాద్ సూర్యనారాయణ గుప్త రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూడు నెలల డెడ్ లైన్ లో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లతో పాటు డబుల్ ఇండ్లు మరమ్మతు చేసి పంపిణి చేయకపోతే నిరాహార దీక్షకుదిగుతాం అని హెచ్చరించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యంగా హౌసింగ్ మంత్రి పొంగులేటి వైఖరి %-% దున్నపోతు మీద వర్షం పడ్డట్టు ఉందని ఏద్దేవ చేసారు. పొంగులేటి... మీరు సమీక్షలు మాత్రమే చేస్తారా..? గరిబోనికి నిజంగా ఇల్లు ఇవ్వాలనే ఉద్దేశం ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. ఎందుకంటే... గత కొంతకాలంగా మంత్రి సమీక్షలు నిర్వహిస్తూ మాటలు కోటలు దాటుతున్నాయి కానీ చేతలు గడప దాటాడం లేదన్నారు. అసెంబ్లీ సాక్షిగా ప్రస్థావించిన ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ లకు పోగులేటి ఇచ్చిన హామీలను తన మొబైల్ ఫోన్ ద్వారా వీడియోలను ఈ విలేకరుల సమావేశంలో చూపించారు. గత ఏడాది కలెక్టర్, అధికారులతో సమీక్ష చేసి దసరాకే ఇళ్లు ఇస్తాం అన్నారు ఇప్పుడు ఇంకో దసరా వచ్చింది-ఇళ్లకు మాత్రం మోక్షం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఏటా 3,500 ఇళ్లు ఇస్తామని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్నా ఎన్ని ఇందిరమ్మ ఇండ్లకు గృహప్రవేశాలు జరిగాయో సమాధానం చెప్పాలని అన్నారు. జాగా ఉన్నవాళ్లకే ఇల్లు అంటున్నారన్నారు. అర్బన్ ఏరియాలో ఒక కార్మికుడికి, ఒక ఆటో డ్రైవర్‌కి గజం జాగా దొరుకుతుందా, దొరకదనే విషయం ప్రభుత్వం అంగీకరించాలన్నారు. మీ పార్టీకి మిత్రపక్షమైన టిఆర్ఎస్ నేతలు, ప్రభుత్వ భూములు కబ్జా చేశారన్నారు. చివరికి చెరువులు కూడా వదిలిపెట్టలేదు, ఇప్పుడు గజం జాగా ఎక్కడి నుంచి తేవాలన్నారు. మొదటి విడతలో జాగా ఉన్నవాళ్లతో పాటు లేనివాళ్లకు ఇళ్ళు నిర్మించి 3500 భర్తీ చేయాలన్నారు. ఇళ్లు ఇస్తే రెండో విడతలో జాగా లేని అర్హులకు ప్రభుత్వం కట్టించి ఇళ్లు ఇవ్వాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

ఇప్పటికే నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని డెడ్‌లైన్ మూడునెలల్లో ఇండ్ల మరమ్మతులు పూర్తి చేసి, లబ్ధిదారులను గుర్తించి కేటాయించాలన్నారు. జరగకపోతే లబ్ధిదారులతో కలిసి నేను ఉద్యమానికి దిగుతమన్నారు. మా కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి అవాస్ యోజన కింద ఇళ్లు ఇస్తోందని, కేంద్రం వాటా కలిపి ఇస్తున్న ఇండ్లపై ప్రధాని పేరు, ఫోటో ఉండాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి న్యాలం రాజు, ఉపాధ్యక్షుడు నాగోల్ల లక్ష్మీనారాయణ, పార్టీ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, చిరంజీవి, రాగి నారాయణ, మాస్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా కంప్యూటర్ ఆపరేటర్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి



టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల పెండింగ్ వెంటనే వేతనాలు వెంటనే మంజూరు చేయాలని రాష్ట్రంలో ని 32 జిల్లాల్లో ని 1579 ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు మండల స్థాయిలో విధులు నిర్వహిస్తున్నారు కాగా వీరికి గత నాలుగు నెలలుగా వేతనాలు అందడం లేదు వీరికి జనవరి 2025 నుంచి వేతనాలు కమిషనర్ కార్యాలయం హైదరాబాదు ద్వారా పొందుతున్నారు గతంలో పొందిన వేతనం అనగా 22,750 కి బదులుగా 19500 ఖాతాలో జమ చేశారు ఇలా వేతనాలు తగ్గించడం వల్లన ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ గా 2015 నుంచి విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం మాకు ఇంతవరకు ఉద్యోగ భద్రత మరియు ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదు ఇప్పటికైనా మా చిరు ఉద్యోగుల ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకొని గత 10 సంవత్సరాల నుండి మాకు హెచ్ ఆర్పి పాలసీని వెంటనే అమలయ్యే విధంగా ప్రభుత్వానికి నివేదిక పంపాలని వెంటనే పెండింగ్ లో ఉన్న నాలుగు నెలలు వేతనాలు వెంటనే చెల్లించాలని మా సమస్యలు ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లాలని బోనకల్ మండల ఎంపీడీవో, ఆర్. రమాదేవి,కి వినతి పత్రం అందజేసి శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడానికి ఆపరేటర్ల సంఘం తరఫున విధులు బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో,తిరుపతిరావు,అలీ,అశోక్,లక్ష్మి, పాల్గొన్నారు.

# గల్లి గల్లి వాడ వాడలో డ్రైనేజ్ డ్రైవ్

**పనులలో నిమగ్నమైన మున్సిపల్ అధికారులు, సిబ్బంది**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గల్లి గల్లి వాడ వాడలో డ్రైనేజ్ డ్రైవ్ కార్యక్రమం సక్సెస్ఫుల్గా కొనసాగుతున్నందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సిబ్బంది నగరంలో పేరుకుపోయిన చెత్తాచెదరాన్ని తొలగిస్తూ శుభ్రతను పాటించే కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల కాలంలోనే గ్రామాలతో పాటు మున్సిపల్ కార్యాలయం అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి శుభ్రత పాటించాలని ఒక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన విషయం అందరికి తెలిసిందే. దీంతో నగరం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సిబ్బంది చెత్తాచెదరని తొలగించేందుకు ప్రత్యేక దృష్టి సారించారు. అంతేకాకుండా సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని చెత్తాచెదరంతో పాటు ఫాగింగ్ కార్యక్రమం ప్రత్యేకంగా చర్యలు చేపట్టారు. అదేవిధంగా చెత్తాచెదరని తొలగించేందుకు ప్రభుత్వపరంగా ఏర్పాటుచేసిన వాహనంలో నగర ప్రజలు సద్వానియోగం చేసుకోవాలని ప్రజలను సంబంధిత అధికారులు సిబ్బంది కోరారు. నగరంలో ఏ ఒక్కరు కూడా అనారోగ్యానికి గురికాకుండా ఉండేందుకు లక్ష్యంగా పనిచేస్తున్నామని వారు తెలియజేస్తున్నారు. నగరంలోని మురికి కాలువలు చెత్తాచెదరంతో కూరుకుపోకుండా దృష్టి సారించినందుకు గల్లి గల్లి వాడ వాడలోని ప్రజలు




మున్సిపల్ సిబ్బంది పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా నగరంలోని ఎక్కడైనా చెత్తాచెదరంతో పాటు మురికి కాలువల సమస్య తలెత్తిన మరుక్షణమే మున్సిపల్ అధికారులకు సిబ్బంది దృష్టికి తీసుకువచ్చే విధంగా సహకరించాలని వారు కోరారు. ఎక్కడైనా సమస్య తలెత్తితే తక్షణమే మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టి క్లీన్ నగరం తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని సూచించారు.

# తిమ్మినేనిపాలెం గ్రామంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

తిమ్మినేనిపాలెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్య గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ మదర్ కార్యదర్శి నాదెండ్ల జయరాజు యువజన అధ్య క్షులు షేక్ మీరాసాహెబ్ నాయకులు కూచిపూడి సురేష్, సామినేని జమలయ్య, ఆళ్ల మోహన్ రావు, పోటు భిక్షం,షేక్ బాబు తెల్ల గోర్ల సత్యనారాయణ,దారెల్లి ప్రభుదానం,నాదెండ్ల సైదులు, కొమ్ము నరేష్, తెల్లబోయిన గోపి,నాదెండ్ల దాసు, మర్రి శేషగిరి, కొలిచలం మధు, డింపుల్ గుగ్గిళ్ళ గోపి,పోటు ఉపేందర్,జడ వేణు, బెల్లంకొండ పృథ్వి, షేక్ ఫరీద్ ,తెల్లగొర్ల రాంబాబు, వడ్డెపూడి నాగరాజు,బెల్లంకొండ కేశవులు, ఏసు ఎంకులు,షేక్ రఫీ ,దారెల్లి లక్ష్మణ్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# మోర్తాడ్ పాఠశాలకు ప్రముఖ పారిశ్రామికవేత్త ఏనుగు దయానంద్ రెడ్డి సహకారం

**పాఠశాలకు మూడు కంప్యూటర్స్, ప్రింటర్ల వితరణ**



టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ / మోర్తాడ్

మోర్తాడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చిట్టాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఏనుగు దయానంద రెడ్డి సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఇందులో భాగంగా సుమారు లక్ష యాభై వేల రూపాయల ఖరీదు గల మూడు కంప్యూటర్స్, ఒక ప్రింటర్ అందజేసి దాతగా నిలిచారు. వీటిని పిడి రాజ్ కుమార్ నావనంది గణేష్, పిడి శ్యామ్ గార్ల ద్వారా పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, ఫిజికల్ డైరెక్టర్ శ్యామ్, ఉపాధ్యాయులు అశోక్, రవీందర్, దీపిక, శకుంతల, అనిత, పద్మ, ఇందిరా, భూలక్ష్మి పాల్గొన్నారు.

# అఖిల భారత జాతీయ బీసీ మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



ఆగస్టు 7న గోవాలో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభ గోడ పత్రికను నిజామాబాద్ నగరంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆవిష్కరించారు. మండల్ డే సందర్భంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 7న ఓబీసీ జాతీయ మహా సభలను నిర్వహిస్తారు%ౌ% అందులో భాగంగా ఆగస్టు 7న గోవా రాష్ట్రంలో జరిగే అఖిల భారత జాతీయ ఓబిసి 10వ మహాసభ నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన గోడపత్రికను నిజామాబాద్ జిల్లా బీసీ జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నుంచి పెద్ద ఎత్తున బీసీలు మహాసభకు తరలి రావాలని జిల్లా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభలో బీసీలకు దేశవ్యాప్తంగా కుల గణన నిర్వహించాలని కేంద్రం నిర్ణయం తీసుకోవాడాన్ని స్వాగతిస్తు అదే విధంగా తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42% ఇవ్వాలనుకున్న రిజర్వేషన్లను కేంద్రం వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేసారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ రంగాలలో బీసీలకు, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించాలని, దేశంలో ఉన్నటువంటి 60 కోట్ల బీసీల స్థితిగతులపైన చర్చించడం జరుగుతుందని, అదేవిధంగా భవిష్యత్తులో అన్ని రాష్ట్రాలలో జరగబోయే ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు దామాషా ప్రకారం టికెట్లు కేటాయించాలని, అన్ని రాజకీయ పార్టీలు బీసీ ముఖ్యమంత్రిని చేయాలని డిమాండ్ చేశారు. బీసీలందరు రాజ్యాధికారమే ధ్యేయంగా ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్ తో పాటు కరిపె రవిందర్, దర్శనం దేవేందర్, శంకర్, అన్నయ్య, శ్రీలత, బగ్గలి అజయ్, విజయ్, బసవసాయి, చంద్రకాంత్, జయ, బాలన్న, సదానంద్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం.



టైమ్స్ ఆఫ్ వార్త ఖమ్మం

పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని రేషన్ విధించకుండా రైతాంగానికి అవసరమైన అన్ని రకాల ఎరువులను సరఫరా చేయాలని పట్టాదార్ పాస్ బుక్ నిబంధనలను వలన కౌలు రైతులకు పోడు రైతులకు ఎరువులు అందటం లేదు .పట్టాదారు పాస్ బుక్ ను నిబంధనలను తీసివేసి గత ఆధార్ కార్డు నిబంధన ప్రకారం ఎరువులు సరఫరా చేయాలని, మార్క్ సైడ్ అధికారులు సొసైటీల ద్వారా నానో యూనియన్ బలవంతంగా అంటగంటి చర్యలను విరమించుకోవాలని ఎరువుల బ్లాక్ మార్కెట్ అరికట్టాలని ప్రమాదకరమైన గడ్డి మందులను నిషేధించాలని ఇతర దేశాల్లో నిషేధానికి గురైన పురుగుమందులను మనదేశంలో కూడా నిషేధించాలని నిషేధిత మందులని అమ్ముతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ఎరువులను బ్లాక్ మార్కెట్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని తదితర డిమాండ్లతో ఖమ్మం జిల్లా కలెక్టర్ కి జిల్లా వ్యవసాయ అధికారి తనసరి పుల్లయ్యకి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మళ్లీ ఇది నాగేశ్వరావు, కోలేటి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు తేజ ఒగ్గు నాగిరెడ్డి, కమ్మటి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి పాశం అప్పారావు, కుర్ర వెంకన్న ,భాను శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో రోడ్లు డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి

**సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై. ఓమయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ నగరంలో రోడ్లు డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని సి పి ఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై. ఓమయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ కార్యాలయం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఓమయ్య మాట్లాడుతూ నిజాంబాద్ నగరంలోని కాలనీలలో రోడ్లు గుంతల మయంగా మారడంతో ప్రజలు వర్షాల కారణంగా నడవడం ఇబ్బందికరంగా మారిందన్నారు. బైక్, ఆటోలపై రైతుల ప్రజలు పాలవుతున్నారని అన్నారు. పాతకాలనీలలో డ్రైనేజీలకు నుంచి మున్సిపల్ నీళ్లకు సంబంధించిన పైపులైన్ ఉండటంతో డ్రైనేజీ నీళ్ళు మున్సిపల్ నీళ్లలో కలిసి వస్తున్నాయని, అవి తాగే ప్రజలు మలేరియా టైఫాయిడ్ లాంటి రోగాల బారిన పడే అవకాశం ఉన్నందున మున్సిపల్ కమిషనర్, స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న జిల్లా కలెక్టర్ స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సఖి సురేష్, నగర నాయకులు ఫెరోస్అలీ, భానుచందర్, కండ్లకోయ గంగాధర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టును ఖండించండి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కర్క గణేష్ ను అర్ధరాత్రి రూరల్ పోలీసులు ఇంటివద్ద అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తీసుకెళ్లారు. ఈ అక్రమ అరెస్టును టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్ ఖండించారు. ముందస్తు పేరిట అర్ధరాత్రిల్లు అరెస్టు చేయడాన్ని నిరసిస్తున్నామన్నారు. పోలీసుల ఈ అప్రజాస్వామిక చర్యలను ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని పిలుపునిచ్చారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



తెలంగాణ ఉప ముఖ్య మంత్రి వర్యులు ఆర్థిక విద్యుత్, ప్రణాళిక శాఖమాత్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన తుడుం కాటమ్మ 45,500/-రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన చెక్కును చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు. చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలియజేసినారు

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
25-07-2025
8

# విద్యార్థులు దంత పరిరక్షణపై అవగాహన కలిగి ఉండాలి

**ఐసిపిఏ కంపెనీ సౌజన్యంతో**

**దంత వైద్య శిబిరం నిర్వహణ**

**చిన్నపిల్లలకు ప్రత్యేకించిన పేస్టులు, బ్రష్ లు, మౌత్ వాసులు, పేపర్ చార్ట్ లు, గేమ్ చార్ట్ల బహుకరణ**

**ముఖ్యఅతిథిగా ఏరియా హాస్పిటల్స్ సూపర్డెంట్ డాక్టర్ నరసింహస్వామి**






వర్ధన్నపేట,జూలై24,టైమ్స్ ఆఫ్ వార్త:

విద్యార్థులు దంతపరిరక్షణపై అవగాహన కలిగివుండాలని, చిన్నపిల్లలకు ప్రత్యేకించిన పేస్టులు, బ్రష్ లు, మౌత్ వాష్ లు, పేపర్ చార్ట్ లు, గేమ్ చార్ట్ లను వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ నరసింహస్వామి విద్యార్థులకు అందించారు. గురువారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని గిరిజన బాలికల వసతి గృహంలో దంత వైద్యులు డాక్టర్ ఎం.భరత్ రెడ్డి ఆధ్వర్యంలో ఐసిపిఏ కంపెనీ సౌజన్యంతో ఉచిత దంత వైద్య అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఏరియా హాస్పిటల్స్ సూపరిండెంట్ డాక్టర్ నరసింహస్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దంత వైద్యులు భరత్ రెడ్డి మాట్లాడుతూ.... పిల్లలు దంతాల సంరక్షణకు దంత వైద్యుల సూచనల మేరకు అవగాహనతో ఉండాలని, విద్యార్థులకు సూచించారు. ముఖ్యంగా నోటి ఆరోగ్యం, శారీరక ఆరోగ్యానికి సూచిక అన్నారు. చిన్నపిల్లల్లో పాలపళ్ళు, శాశ్వత పళ్ళ వ్యత్యాసాల వల్ల ఎగుడు దిగుడుగా వస్తాయని, ఆరు నెలల్లో ఒక్కసారి ధంత వైద్యుని కలవాలని అన్నారు. చిన్నపిల్లలు పెద్దవారు వాడే పెద్ద బ్రష్ లు, పెద్దలు వాడే పేస్టులు, వాడ రాదన్నారు. గిరిజన ప్రాంతాలలో అయితే నేటికీ వేప పుల్లలు, ఇటుక పొడి మొదలగు విధానాలను ఇంకా వాడుతున్నారని, కానీ చిన్నపిల్లలు చిన్న సైజు బ్రష్లు మాత్రమే వాడాలని, జనరల్ లేదా పిల్లలకు ప్రత్యేకించినా పేస్టులు మాత్రమే వాడాలని అన్నారు. ప్రాథమిక దశలలో ట్రీట్మెంట్ చేయించుకోవాలని, తీసివేయాల్సి వస్తే పర్మినెంట్ పన్ను మళ్ళీ రాదు. తిరిగి మిశ్రమ పళ్ళుకు మాత్రమే అవకాశం అన్నారు. వంకర, టింకర ఎత్తుపళ్ళు ఉంటె ముఖ సౌందర్యం మారుతుందన్నారు. పిల్లలలో దవడ హెచ్చుతగ్గులకు చిన్నప్పుడే దంత వైద్యుల సహాయం తీసుకోకుంటే పెద్ద పెరిగిన తర్వాత సర్జరీలకు దారి తీయవచ్చునన్నారు. బ్రషింగ్ విధానాలు పళ్ళు పిప్పి కాకుండా ఉపయోగపడే అస్త్రాలు అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేకించిన పేస్టులు, బ్రష్ లు, మౌతువాష్లు, చిన్న స్కేలులు, పేపర్, గేమ్స్ చార్టులను అందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన వసతి గృహ వార్డెన్ వీ.రాందాస్, ఏరియా హాస్పిటల్ ఆర్.ఎం.ఓ. భరత్, ఐ.సి.పి.ఏ. కంపెనీ నిర్వాహకులు, హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ చెక్కు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక , విద్యుత్, ప్రణాళిక శాఖమాత్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన వంకాయల నవీన్ కు 30,000/వేల- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన చెక్కును సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకెన నాగేశ్వరరావు లబ్ధిదారుడుకి అందజేశారు కార్యక్రమంలో మట్టా వెంకటర్రావు ,అన్నపురెడ్డి గురవయ్య, పులిపాటి వెంకన్న తదితరులు ఉన్నారు.

## శ్రీ రమణ మహర్షి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం..

**ప్రతి అమావాస్య రోజున అన్నదానం.. ట్రస్ట్ సభ్యులు జి. మోహన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



గండిమైసమ్మ చౌరస్తాలో అమావాస్య రోజును పురస్కరించుకుని శ్రీ రమణ మహర్షి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేయడం ఆనందంగా ఉందని ట్రస్ట్ సభ్యులు జి. మోహన్ రెడ్డి తెలిపారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని, ఎంతో మంది పేదలు అన్నం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. అన్నిదానాల్లోకెల్లా అన్నదానం మిన్న అనే సూక్తితో శ్రీ రమణ మహర్షి అడుగుజాడల్లో నడుస్తూ ప్రతి అమావాస్య రోజున అన్నదానం చేస్తున్నట్లు చెప్పారు. అన్నదానంతో పాటు పేదలకు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. అన్నదానానికి ముందు గోమాతలకు ట్రస్ట్ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ సాయి గణేష్ హాస్టల్ నిర్వాహకులు నారాయణ రావు, ఆర్ కె రాంబాబు ముఖ్య అతిథులుగా హాజరై అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు జి మోహన్ రెడ్డి, మధు గౌడ్, నరసింహారెడ్డి, శీను, కేశవరెడ్డి, నాయుడు, మైపాల్ రెడ్డి, వెంకటేష్, చారి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్డుపల్లి కిష్టమ్మకి నివాళులర్పించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడు బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు మాతృమూర్తి బొడ్డుపల్లి కిష్టమ్మ దశదిన కర్మ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించిన డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, సీనియర్ జర్నలిస్ట్ ఉప్పు సత్యనారాయణ, కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న, సీనియర్ జర్నలిస్ట్ జాషువా, తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్‌ను కలసిన చర్చి పాస్టర్ల సంఘం సభ్యులు..

**తమ సమస్య లను పరిష్కరించాలని బండి రమేష్ కు వినతి..**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం చర్చి పాస్టర్ల సంఘం సభ్యులు గురువారం టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ని మూసాపేట హేమ దుర్గా భవన్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను, రమేష్ దృష్టికి తీసుకువచ్చారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్రిస్టియన్ మైనార్టీ ప్రజలకు కూడా అందేలా చర్యలు తీసుకోవాలని వారు రమేష్ కి విజ్ఞప్తి చేశారు. వారి సమస్యల పరిష్కారానికి రమేష్ సానుకూలంగా స్పందించారు.త్వరలో క్రిస్టియన్ సంఘాలతో సమావేశమవుతానని ఆయన హామీ ఇచ్చారు.

## ఆల్విన్ కాలనీలో టీ స్టాల్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన టీ స్టాల్ ను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ టీ స్టాల్ వ్యాపారం మంచిగా జరిగి అభివృద్ధి చెందాలని, కస్టమర్ ల మన్నలను పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు..

**ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, ఇండోర్ క్రీడా సామాగ్రి పంపిణి..**

**కార్పొరేటర్ రోజాదేవి రంగారావు..**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్‌లో బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని, బాగ్ అమీర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, స్థానిక నాయకులతో కలసి కేక్ కట్ చేసి, గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా భాగ్ అమీర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠశాల బ్యాగులు, ఇండోర్ క్రీడా సామాగ్రిని అందచేసిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు..ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కేటీఆర్ తన నాయకత్వ విజ్ఞానంతో, ప్రత్యేక దూరదృష్టితో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, తెలంగాణను ప్రపంచ పటంలో ప్రత్యేక గుర్తింపు పొందేలా చేశారన్నారు. కేటీఆర్ కి ఆయురారోగ్యాలు, సంతోషాలు, విజయాలు అలవరచాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని చెప్పారు.తెలంగాణ అభివృద్ధిలో ఆయన మరిన్ని ఘన విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఆంజనేయులు ,తీగల కృష్ణారావు, బాబు,జగదీష్ గౌడ్, రవీందర్రావు, నరహరి , హరీష్ ,విష్ణు ,సంతోష్ , మాధవి రెడ్డి, శైలజ ,అనిత, రాధిక, శ్రావణి,తదితరులు పాల్గొన్నారు..

## జిల్లా సహాయ కార్యదర్శిగా అప్పారావు ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



టీయూ డబ్ల్యూయుజె(ఐజేయు) జిల్లా మహాసభ గురువారం వైరా పట్టణంలో జరిగింది.సభ అనంతరం నూతన కార్యవర్గం ను ఎన్నుకున్నారు.జిల్లా సహాయ కార్యదర్శి గా మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన ఆలస్యం అప్పారావు ను(టివి9) నియమిస్తూ కమిటీ నిర్ణయించింది.

## ఉప ముఖ్యమంత్రి ఆదేశాలతో 5గురు ప్రాణాలు కాపాడిన అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండలం చిన్న మండవ మున్నేరు వరద లో చిక్కున్న 5 మంది.కుల గణన సర్వే ప్రెసెంటేషన్ పని పై ఢిల్లీలో ఉన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో వెంటనే రంగంలోకి దిగిన ఖమ్మం జిల్లా ఉన్నతాధికారులు .ఉప ముఖ్యమంత్రి ఆదేశాలతో వెంటనే స్పందించిన జాయింట్ కలెక్టర్, తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ రఘు ,రెవెన్యూ సిబ్బంది, ఎస్సై నాగుల మేర పోలీస్ సిబ్బంది,రంగంలోకి దిగిన ఎన్ డి ఆర్ ఎస్ బృందాలు .గేదెలు మేపుకునేదుకొల్లి అకస్మాత్తుగా పెరిగిన వరదలో చిక్కున్న వారిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చిన ఎన్ డి ఆర్ ఎస్ సభ్యులు.ఐదుగురు సురక్షితంగా ఒడ్డుకు చేరడంతో ఆనందం వ్యక్తం చేసిన గ్రామస్తులు. అత్యంత ముఖ్యమైన పనిలో ఉన్నప్పటికీ నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం పర్యవేక్షించిన

## తహసిల్దార్ కరుణాకర్ రెడ్డికి మెమోరాండం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండలం యుఎస్పిసి మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర జిల్లా కమిటీల పిలుపుల మేరకు మండల తహసిల్దార్ కరుణాకర్ రెడ్డి కి మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి తరపున మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోటకూరి శ్రీనివాసరావు, ఉదారపు నాగేశ్వరరావు, పూనాటి వెంకటేశ్వరరావు ,వి రాంబాబు, జలీల్ పాషా పాల్గొన్నారు.

## యురియా కోసం రైతుల కష్టాలు..

**బీజేపీ మండల అధ్యక్షులు కొండా గోపి**



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

రైతులకు కేంద్ర ప్రభుత్వం యూరియాను రాష్ట్ర ప్రభుత్వాలకు సరపర చేస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించడంలో విఫలం అవుతుందని, చింతకాని మండల అధ్యక్షుడు కొండా గోపి వ్యక్తం చేశారు. రైతులు లైన్లో నిలబడలేక వారి యొక్క చెప్పులను లైన్ లో ఉంచి వేచి ఉంటున్నారని ఆయన అన్నారు. వాతావరణ పరిస్థితుల వల్ల రాష్ట్ర ప్రభుత్వం యూరియా అందించడంలో విఫలమయి రైతులను ఇబ్బంది పెడుతుందని అన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చింతకాని మండల పరిధిలోని పొనుగోటి రత్నాకర్ ఇంటి వద్ద తెలంగాణ రాష్ట్రం టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చింతకాని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు, జిల్లా నాయకులు మంకెన రమేష్,వంకాయలపాటి లచ్చయ్య,అంబటి వెంకటి,యూత్ అధ్యక్షులు పిన్నెల్లి శ్రీనివాస్ ముఖ్య నాయకులు,వేముల నరసయ్య, గడ్డం శ్రీను, మాజీ సర్పంచులు చాట్ల సురేష్,తిరుపతి కొండలు, కాలంగి లలిత బండి రామారావు, నాయకులు నన్నక నరసరావు, షబ్బీర్ ఖాన్,పర్చ గాని కొండలు, లక్ష్మణరావు, షీలార్,జావీద్,మదార్ సాహెబ్,బొగ్గారాపు రాంబాబు, సోమా నాగేశ్వర రావు,చలామయ్య, సామినేని అప్పారావు,నవీన్ కొల్లి బాబు, తదితరులు పాల్గొన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
25-07-2025
9

# నాణ్యమైన వైద్య సేవలు.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారానే సాధ్యం

**ఇందిరమ్మ గృహ నిర్మాణాలు వేగం పెంచాలి**

**బీసీ సంక్షేమ శాఖ వసతి గృహ విద్యార్థుల నాణ్యమైన మెనూ అందించాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి





నాణ్యమైన వైద్య సేవలు, ఇందిరమ్మ ఇండ్ల సమర్థ పురోగతి, సంక్షేమ శాఖ వసతి గృహాల పనితీరుపై సుడిగాలి పర్యటన నిర్వహించిన కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్దుర్తి మండలం లో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటిస్తూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమర్థ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు సలహాలు అందిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు వ్యాధులు సోకే ప్రమాదం ఉందని దానికి అనుగుణంగా జ్వరాలకు సంబంధించి మందులు అందుబాటులో ఉంచుకోవాలని, రోగులకు ఉత్తమ వైద్య సేవలు లక్ష్యంగా పనిచేయాలన్నారు, అనంతరం ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలిస్తూ త్వరితగతిన ఇల్లు నిర్మించుకోవాలని ప్రభుత్వం ద్వారా దశల వారీగా బిల్లు లబ్ధిదారుని అకౌంట్లో జమవుతుందని తెలిపారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాన్ని పరిశీలిస్తూ విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందించాలని, , కార్పొరేట్ స్థాయిలో అన్ని రకాల మౌలిక వసతులతో ప్రభుత్వం విద్యా సంక్షేమానికి విశేష కృషి చేస్తుందని మంచిగా చదువుకుని విద్యను అభ్యసించే పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎరువుల షాపు, ప్రభుత్వ పాఠశాల తనిఖీ

**విద్యార్థుల హాజరు శాతం పెంచడంలో తల్లిదండ్రులు సహాయ సహకారాలు అందించాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ అఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి:



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం కేంద్రంలోని కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఫెర్టిలైజర్ షాపును కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా జిల్లా పరిషత్ పాఠశాలను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను ప్రశ్నల రూపంలో అడిగి తెలుసుకున్నారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గదిలో పదవ తరగతి విద్యార్థులను సబ్జెక్టు వారీగా సామర్థ్యాలను అడిగి తెలుసుకుని అన్ని సబ్జెక్ట్ లలో ముందంజలో ఉండాలని సూచించారు. ప్రభుత్వం పాఠశాలల విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తుందని విద్యార్థులు ఎవరు కూడా డ్రాప్ అవుట్ కాకుండా పాఠశాలకు పంపించి ఉపాధ్యాయులకు సహకరించాలని నేటి బాలలే రేపటి పౌరులు సమాజ నిర్మాతలుగా విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. విద్యార్థుల పఠనా సామర్థ్యం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థుల కు ప్రత్యేక తరగతులు నిర్వహించి ముందంజలో ఉండేలా ప్రోత్సహించాలన్నారు. వెల్దుర్తి మండలంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఎరువుల గోడౌను కలెక్టర్ పరిశీలించారు. మండల వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులతో ముఖాముఖి చేయడం జరుగుతుందని జిల్లాలో ఎక్కడా కూడా ఎరువులు కొరతలేదని, ధరలు పట్టిక పరిశీలించారు. ఆధార్ నమోదు చేయాలని, విధిగా కొనుగోలు చేసిన వారికి రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. ఎరువులు, విత్తనాలు కృత్రిమ కొరత సృష్టించినా, బ్లాక్ మార్కెట్ కు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రద్దీ ఉంటే స్లిప్పులు జారీ చేసి క్రమపద్ధతిలో ఎరువులు ఇవ్వాలని, ఎక్కువ సేపు రైతులు నిరీక్షించకుండా ఉండేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ కు మద్దతిస్తాం మతపరమైన రిజర్వేషన్ కు కాదు..

**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి.**



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి :

రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా కార్యాలయంలో మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ పై ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించడానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ 42 శాతానికి బీసీల రిజర్వేషన్ పెంచుతామని తెలంగాణ గవర్నమెంట్ చెప్పినప్పుడు మేము స్వాగతించాం కానీ భారత రాజ్యాంగం అంబేద్కర్ గారు చెప్పిన మతపరమైన రిజర్వేషన్లు స్వాగతించమని చెప్పాను అందులో భాగంగానే ఈ తెలంగాణ గవర్నమెంట్ 42 శాతం లో కొత్తగా ఎప్పుడూ లేనివిధంగా ముస్లింలలో ఓబిసి ముస్లింలు 10 శాతం అని చెప్తూ బీసీ సమాజాన్ని మోసం చేస్తున్న గవర్నమెంట్ గతంలో ముస్లింలది 4 శాతం అయితే ఇప్పుడు కొత్తగా 4 శాతం నుండి 10 శాతానికి పెంచడం అంటే 150 శాతం వాటా వాళ్లది పెంచడం..అసలు బీసీలది మొదటగా 28% ఇప్పుడు అందులో ఈ బీసీ రిజర్వేషన్ అని తెచ్చి 42 శాతం అంటే అందులో 10% ముస్లిం ఓబీసీలు అని చెప్తున్నారు 42 శాతం లో 10% పోతే ఇప్పుడు కొత్తగా బీసీలకు 32 శాతం అంటే ఈ గవర్నమెంట్ బీసీలకు 28 నుండి 32 కు అంటే 15% పెరగడం జరిగింది అసలు ఇది ముస్లిం రిజర్వేషన్ బీసీ రిజర్వేషన్ అనేది ప్రజలు గమనిస్తున్నారు ఈ గవర్నమెంట్ కు ఏమాత్రం చిత్తశుద్ధి లేదు.కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మేం బీసీ నాయకుడికి రాష్ట్ర అధ్యక్షులు ఇచ్చాం జాతీయ అధ్యక్షుడు ఇచ్చాం అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఒక్క బీసీ నైనా ముఖ్యమంత్రిగా మీ జాతీయ పార్టీ పేరును పంపించిందా.. 42 శాతం వాటాలో భాగంగా క్యాబినెట్లో ఎంతమంది బిసి మంత్రులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రాగి రాములు గారు, సుభాష్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ మధుసూదన్ గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాముల నాయక్ జిల్లా నాయకులు రంజిత్ రెడ్డి, ప్రభాకర్, రాజేందర్, కల్కి నాగరాజు, సుంకోజు రాజు, మధు, శ్రీనివాస్, ఆంజనేయులు, లోకేష్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్‌లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు ఎం. పద్మాదేవందర్ రెడ్డి**

టైమ్స్ అఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి:

మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు నాయకులతో కలసి కేక్ కట్ చేసి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సంబరాలు చేసుకున్నారు. మెదక్ జిల్లా బిఆర్ఎస్ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఎం పద్మాదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి, కల్వకుంట్ల.తారక రామారావు (కేటీఆర్)జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తల నడుమ కేకు కట్ చేసి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి. కేటీఆర్‌కి బిఆర్ఎస్ మెదక్ జిల్లా, బిఆర్ఎస్ కుటుంబ సభ్యుల తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయకులందరూ కేకును కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కేటీఆర్ జన్మదిన వేడుకలు పార్టీ నాయకుల కార్యకర్తలు మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. కేటీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించారు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో ఆ భగవంతుడు మరింతో మనోధైర్యాన్ని ఇచ్చి గట్టిగా పోరాడే శక్తిని ఇవ్వాలని అన్నారు. గత 10 సంవత్సరాల్లో బిఆర్ఎస్ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్, ఐటి,పురపాలక సంఘం మంత్రిగా కేటీఆర్ ఎన్నో అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. పలు శాఖల మంత్రిగా ఉండి ఆ పదవికి వన్నె తెచ్చారు. తెలంగాణ ను ప్రగతి పథంలో ముందుండి నడిపించారు. తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వంతో పోరాటం చేస్తూ ఉన్నాడు. ప్రభుత్వంతో ప్రజల కోసం పోరాటం చేస్తున్న కేటీఆర్‌కి భగవంతుడు మరింత శక్తిని ఇవ్వాలని ఈ



సందర్భంగా అన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రానికి మరెన్నో సేవలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్లు ఆరేళ్ల. మల్లికార్జున్ గౌడ్,బట్టి జగపతి, పిఎసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి ,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు,మాజీ కౌన్సిలర్లు జయ రాజ్,ఆర్ కె శ్రీనివాస్, మాయ మల్లేశం, చంద్రకళ, విజయ లక్ష్మి, న్యాయవాది జీవన్రావు,మెదక్, హవెలిఘనపూర్, శంకరంపేట ఆర్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్,సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, పట్లోరి.రాజు, పట్టణ పార్టీ కోకన్వీనర్లు గడ్డమీద.కృష్ణ గౌడ్ లింగారెడ్డి,కండెల.సాయిలు,జుబేర్ అహ్మద్,మెదక్ మండల రైతు బంధు మాజీ అధ్యక్షులు కిష్టయ్య, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ పట్లోళ్ల.విష్ణువర్ధన్ రెడ్డి, నర్సింగి తాజా మాజీ వైస్ ఎంపీపీ సుజాత శంకర్, నియోజకవర్గంలోని మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, పట్టణ, మండల నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 29న ఆర్టీఐ కమిషనర్ల మెదక్ జిల్లా పర్యటన

**పౌర సమాచార అధికారులు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి:




29న రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్, రాష్ట్ర సమాచార కమిషనర్లు, తెలంగాణ సమాచార కమిషన్, మెదక్ జిల్లా పర్యటన ఖరారు. సమాచార హక్కు (ఆర్టీఐ) చట్టం గురించి పౌర సమాచార అధికారులు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం రిసోర్స్ పర్సన్ యూసఫ్ అలీ ఆధ్వర్యంలో పౌర సమాచార అధికారులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు కలెక్టర్ గురువారం కలెక్టరేట్ కార్యాలయ ప్రజావాణి హాలులో జరిగిన సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 29-07-2025న రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్, రాష్ట్ర సమాచార కమిషనర్లు, తెలంగాణ సమాచార కమిషన్, హైదరాబాద్ నుండి మెదక్ వరకు పర్యటన కార్యక్రమం. ఉంటుందన్నారు. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఒక పిఐఓ ఉంటారని అతను లేదా ఆమె ప్రజల సమాచార అభ్యర్థనలను స్వీకరించి, వాటికి సమాధానం ఇస్తారని తెలిపారు. సమాచార హక్కు చట్టం చట్టం గురించి పౌర సమాచార అధికారులు మరింత అవగాహన కలిగి ఉండాలని "దరఖాస్తుదారులకు సమాచారం అందించడం సంబంధిత అధికారుల బాధ్యత" అని ఆయన అన్నారు. నిబంధనలకు లోబడి పౌరులకు సమాచారం అందించడంలో జవాబుదారీతనంతో వ్యవహరించాలన్నారు. సదస్సులో, అధికారులు చట్టం యొక్క వివిధ అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని ముఖ్యంగా పౌరుల నుండి అభ్యర్థనలను స్వీకరించడం, సమాచారాన్ని అందించడం, అప్పీళ్లను నిర్వహించడం వంటి విషయాలపై.స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు.జిల్లాలో ఆర్టీ ఐ ప్రక్రియ సజావుగా జరిగేలా చూసుకోవాలి.సమాచార అభ్యర్థనలను సకాలంలో అందించడానికి, ప్రజలకు అవసరమైన సమాచారం సులభంగా అందించడానికి ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలో ఆర్టిఐ పెండింగ్ దరఖాస్తులపై వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, అదనపు ఎస్పీ మహేందర్, సమాచార హక్కు చట్టం రిసోర్స్ పర్సన్ యూసఫ్ అలీ, ఆర్డీవోలు నర్సాపూర్ మహిపాల్ రెడ్డి తూప్రాన్ జై చంద్రారెడ్డి, మెదక్ రమాదేవి పౌర సమాచార అధికారులు, పోలీస్ యంత్రాంగం పాల్గొన్నారు.

# వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి:



ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మెదక్ జిల్లా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చెరువులు కుంటలకు ఎవ్వరూ వెళ్ళకుండా ప్రమాద సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేయలని అన్నారు. యస్.హెచ్.ఒ.లు ప్రత్యేకంగా తమ తమ ఏరియాలో ఉన్న చెరువులు కుంటలను సందర్శించి, ప్రమాద అంచున ఉన్న ఆనకట్టల సమాచారం అందించవలసిందిగా సూచించారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు. వాహన దారులు అతి వేగంగా వాహనాలను నడపరాదు, స్కిడ్ అయ్యి పడి ప్రమాదం జరిగే అవకాశం ఉంది కావున అతి వేగంగా వాహనాలను నడపరాదు. ప్రమాద కారణాల దృష్ట్యా ఉదృతంగా ప్రవహిస్తున్న కాలువలు, నదులు, చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లారాదు. రైతులు పొలాలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్త వహించాలి. విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకకూడదు. నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లారాదు. వాగులు వంకలు బ్రిడ్జ్ లపై నుండి పొంగి, ప్రవహించే సమయంలో దాటాడానికి ప్రయత్నించరాదు. శిధిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ఎలక్ట్రిక్ వైర్స్ తాకవద్దని, గ్రామాలలో చేపల వేటకు ఎవరు వెళ్ళవద్దన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని అన్నారు.

# టీయూడబ్ల్యూజే జిల్లా నాలుగో మహాసభలో మండల ప్రెస్ క్లబ్ సభ్యులు.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



వైరాలోజి జరిగినటీయూడబ్ల్యూజే జిల్లా నాలుగో మహాసభలో మండల ప్రెస్ క్లబ్ సభ్యులు గార్లపాటి రమేష్, లింగం రాంబాబు,పెరిక నాగేశ్వరావు, చిట్టూరి నరేష్,అలవాల వెంకట నరసయ్య, గండరాపు రామారావు, చారి, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్ ఓ సి అందజేత

**కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపిన సురేష్**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి:



మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన తుమ్మల మల్లయ్య,కు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో 2లక్షల ఎల్ఓసి మంజూరు అయ్యింది.ఈ మేరకు గురు వారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల రమేష్,చేతుల మీదుగా బాధితుని కుమారుడు సురేష్,కు ఎల్ఓసిని అంద జేశారు. ఎల్ఓసికి సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంతరావు,కుగ్రామ కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షులు బొమ్మన శ్రీనివాస్, యాదవ రెడ్డి, రెడ్డి యాదగిరి, జంగి యాదగిరి, జంగి శ్రీనివాస్,పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ సభ్యులుగా రమేష్ ,రాంబాబు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



తెలంగాణ జర్నలిస్టు సంఘం టియుడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కమిటీ సభ్యునిగా చింతకాని మండలం వార్త సీనియర్ పాత్రికేయులు గార్లపాటి రమేష్ ,లింగం రాంబాబు లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైరా శబరి గార్డెన్ లో గురువారం జరిగిన ఖమ్మం జిల్లా యూనియన్ నాలుగో మహాసభలో ఈ మేరకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.... సుదీర్ఘకాలంగా జర్నలిస్టులుగా పనిచేస్తూ వృత్తితో పాటు యూనియన్ కార్యకలాపాల్లో కీలక భూమిక పోషిస్తున్న రమేష్ ,రాంబాబు కు జిల్లా కమిటీలో స్థానం కల్పించడం పట్ల పలువురు జర్నలిస్టులు ,వివిధ రాజకీయ పార్టీల నాయకులు ,ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా రమేష్ ,రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు విరాహత్ ఆలీ ,రాం నారాయణ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు ,మైస పాపారావుకు కృతజ్ఞతలు తెలియజేశారు . ఎంతో నమ్మకంతో జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నందుకు మావంతుగా శక్తి వంచన లేకుండా జర్నలిస్టు సమస్యలపై పోరాటం చేస్తానని తెలిపారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999